THE ANDHRA PATRIKA, MADRAS.



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల; మద్రాసు 1.

Regd No M 1118 | సంపుటం 37, సంచిక నెం 118 | వికృతి సం॥ విజాషాఢ శు॥ త్రయోదశి గురువారం 27-7-1950 | విడిపత్రిక వెల 1 అణా

317746

ఆంధ్ర కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికల తగాదాల విచారణ ప్రారంభం

"విశాఖజిల్లా విభజన ఆగస్టు 15-న అసంభవం"

జరగవలసిన తొలి కార్యక్రమాన్ని ఇప్పటివరకూ ప్రారంభించనేలేదట

న్యాయ, పరిపాలనా శాఖల విభజనకు ఘాత్రం త్వరిత ఏర్పాట్లు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జులై 25 విశాఖజిల్లాలో న్యాయ, పరిపాలనశాఖల విభజన ఆగస్టు 15 న అమలులోకి వస్తుంది. ఆ రోజునే, దానితో పాటు, జిల్లా విభజన జరుగుతుందని అన్నారు అయితే, న్యాయ, పరిపాలనా శాఖల విభజనకు వలసిన ఏర్పాట్లు జరిగిపోతున్నవి గాని, జిల్లా విభజన విషయమై ఇదమిత్థమైన ఉత్తరువులు ఏమీ రానందున ఆపని ప్రారంభమే కాలేదు. ఆ రోజున జిల్లా విభజన అమలుజరగటం అసాధ్యమని రెవిన్యూ శాఖలో ఉన్నత స్థాయికి చెందినవా రన్నారు

జిల్లా విభజన సందర్భంలో ప్రాథమిక ఏర్పాట్లకు, వివిధ విభాగాలతో రికార్డులు చేరులు పైపు చేయవలసి వుంటుందనీ అందుకు కావలసిన సిబ్బంది గానీ, పరికరాలను గానీ ప్రభుత్వం సమకూర్చ లేదనీ తెలిసింది.

ఇంతేకాక, రెవిన్యూ మంత్రి ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు కలెక్టరుతో జరిపిన చర్చలలో కూడా లోపాయికారీ వేనని తెలిసింది శ్రీకాకుళం కలెక్టరు కచేరీ భవనాల నిర్మాణానికి సూచింపబడిన కొన్ని స్థలాలను చూడటం తప్ప విధివసకు సంబంధించిన విషయాలేమీ ఆయన పరిశీలించ లేదని కూడా తెలిసింది

న్యాయ శాఖను వేరు చేయటంతో, ఆ శాఖకు కొత్త ఉద్యోగులను నియమించవలసి వున్నదనీ, రెవిన్యూ శాఖలో వుండి ఆ పనులు చేస్తూవున్నవారు ఆశాఖలోకి పోవడానికి ఒప్పుదలమాప లేదనీ కూడా తెలిసింది

సత్వర పరిష్కార సాధనే తన ఆశయమని పాటిల్ ప్రకటన

"భట్‌గారి బదులుగాక; శేషించిన పని పూర్తిచేయడానికే నేనువచ్చాను"

అన్ని వర్గాలకూ పరిష్కార విజ్ఞప్తి

"ఎన్నికలలో సామరస్యం సిద్ధిస్తే ఆంధ్రరాష్ట్రం లభించినట్లే"

చెన్నపట్నం, జులై 26 ఆంధ్రకాంగ్రెసు పంచాయతీ ఎన్నికల తగాదాలపై పరిష్కర్తగా నియమితులైన ఎస్ కే పాటిల్‌గారు నేటి మధ్యాహ్నం 2 గం॥లకు విచారణ ప్రారంభించారు. ఆంధ్రజిల్లాల కాంగ్రెసు ప్రముఖులందరూ ఈ విచారణకు హాజరైనారు

అందరూ ఓర్పువహించి, సామరస్యంతో మెలగాలనీ, దాదాపు 9 లక్షల పేర్లుగల ప్రాథమిక సభ్యుల జాబితాల మంచిచెడ్డలను గురించి తాను ఇప్పుడు విచారించదలచలేదనీ, ఆపనికి పూనుకున్నట్లయితే ఎన్నికలు 1951 లో గాని పూర్తికావనీ, అందుచేత ఉభయపక్షాల వారూ గతాన్ని విస్మరించి ఈ సభ్యత్వాల విషయంలో ఒక ఒప్పందానికి రావలెననీ మొట్టమొదట పాటిల్‌గారు ఒక ప్రత్యేక విజ్ఞప్తిచేశారు

"శీఘ్రగతిన వ్యవహార పరిష్కారము లో నేను పరమ విశ్వాసము కలవాడను ఆంధ్రులు గూడా శీఘ్రపరిష్కారములో నమ్మకము ఉన్నవారని నమ్ముచున్నాను. రెండు రోజులలో ఈ వ్యవహార కాండ అంతయూ ముగించగలనని ఆశించుచున్నాను కాంగ్రెసు కుటుంబములోని ఉభయ పక్షములవారు శిక్షణను, స్నేహమును, సామరస్యమును పాటించి సమాధానముతో మెలగి నాకు తోడ్పడగలరని ఆశించుచున్నాను" అని ఎస్ కే పాటిల్‌గారు నేడు విమానాశ్రయములో దిగిన వెంటనే ఆంధ్ర కాంగ్రెసు పంచాయతీ తగాదాలనుగూర్చి ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపిరి బొంబాయినుంచి విమానం మధ్యాహ్నం 12-20 గం॥లకు మీనంబాకం విమానాశ్రయములో దిగెను

పుష్పమాలాలంకృతులైన ఎస్ కే పాటిల్ డా॥ చెరియన్ గారలు విమానాశ్రయంలో దిగినప్పటి చిత్రము

డచ్చి ఇండీస్ సేనకు ఉద్వాసన

సైనిక కార్యాలయాలు ఇండోనీషియా వశం

జకార్తా, జులై 25 ఇండోనీషియాలో డచ్చిసైన్యానికి డచ్చి ఇండీస్ సైన్యానికి అధిపతిగా ఉంటున్న, లెఫ్టినెంట్ జనరల్ డి హాన్ బర్గ్ అనే ప్రధాన తన సైనిక ప్రధాన కార్యాలయాన్ని తదితర భవనాలను ఇండోనీషియా సైన్యం పరంచేశాడు 120 సంవత్సరాలుగా, ఇండోనీషియాలో ఉంటున్న డచ్చిసైన్యానికి సేనాధిపత్యానికి యింతటితో స్వస్తి చెప్పడమైనది త్రిశం డిసెంబర్‌లో ఇండోనీషియా సర్వ స్వతంత్ర రిపబ్లిక్‌గా మారినపుడే, ఇండోనీషియాలుండి డచ్చిసైన్యాల ఉపసంహారం ప్రారంభమైంది. కాని, 8 వేలమంది డచ్చిసైనికులు డచ్చి సైన్యంలో 12 వేలమంది ఇండోనీషియనులు ఉపసంహారానికి, లేదా ఉద్వాసనకు యింత కాలంగా ఎదురు చూస్తున్నారు తేదటి నుంచి యీ సైన్యానికి ఉద్వాసనచెప్పడం ప్రారంభమౌతుంది ఇందులోని కొంతమంది ఇండోనీషియా సైన్యంలో చేరుతున్నారు కొంతమంది సైనికవృత్తిని మానుకొంటున్నారు

రాయల్ నెదర్లాండ్ ఇండోనీషియా సైన్యం 120 సంవత్సరాలుగా ఎంతో సైన్యాన్ని ప్రదర్శిస్తూ, భక్తి విశ్వాసాలతో పనిచేసినందుకు జాతీయ జాతాణి కృతజ్ఞత తెలిపిరి.

జపాన్ లో కోస్తా గస్తీదళాలు

అనుమతిలేనివారు రాకుండా జాగ్రత చర్యలు

టోక్యో, జులై 25 దక్షిణ కొరియానుంచి అనుమతిలేకుండా కాందిశీకులు జపానులోకి ప్రవేశించకుండా నిరోధించే నిమిత్తం జపాను కోస్తా గస్తీదళాలు ఎక్కువగా చేయబడుతున్నవని క్యోడా వార్తాసంస్థ నేడు ప్రకటించినది

కొరియాకూ, జపానుకూ మధ్య ఉన్న జాషీమా ద్వీపంలోనూ, క్యూషూ ద్వీపపు ఉత్తరతీరంలోనూ ప్రత్యేక జాగ్రత్త తీసుకోబడుతున్నది

పుసాన్‌నుంచి వస్తున్న వార్తలను పట్టి చాలామంది కాందిశీకులు ఆ రేవు లోనికి, జపానకు రావాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది కొరియాయుద్ధం మొదలైనప్పటినుంచీ ఇప్పటివరకూ జపాను గస్తీదళాలు అక్రమంగా దేశంలో ప్రవేశించప్రయత్నిస్తున్న 90 మంది కొరియన్లను అరెస్టు చేసినవి

కొరియా సమస్యా పరిష్కారానికి భారతప్రభుత్వం మళ్లీ ప్రయత్నించలేదు

జులై 19 తరువాత ప్రధాని నెహ్రూ ఎచిసన్‌కు లేఖ వ్రాయనే లేదట

లండన్, జులై 25 కొరియా యుద్ధసమస్యను పరిష్కరించుటకు, లండన్‌లోని రాయబార వర్గ లద్వారా, భారతప్రభుత్వం మళ్లీ యత్నప్రయత్నాలు చేయలేదని, యిక్కడి భారతీయవర్గాలవారు తెలియజేశారు ఈ సమస్యాపరిష్కారాని కాను యింతక్రితం చేసిన ప్రతిపాదనలను, భారతప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించుటకు ప్రయత్నిస్తుందని, కొన్ని లండన్ పత్రికలలో వార్తలు వెలువడినవి భారత హైకమీషనర్ కృష్ణమీనన్ కొత్తప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాడని, త్రిశం గురువారంనాడు లండన్‌లోని రష్యన్ రాయబారిని కలుసుకున్నాడని, యీ పత్రికలు వెల్లడించాయి. హైకమీషనర్ కృష్ణమీనన్ యిలాంటి ప్రయత్నాలేమీ చేయడంలేదని యిక్కడి భారతీయవర్గాలవారు అన్నారు త్రిశం గురువారం రేడియో మామూలు వ్యవహారానికి సంబంధించే రష్యన్ రాయబారిని కలుసుకున్నాడుగాని, కొరియా యుద్ధపరిస్థితికి, కృష్ణమీనన్ రష్యా రాయబారిని కలుసుకోవడానికి సంబంధమేమీ లేదని గూడా పేర్కొన్నారు

ఎచిసన్‌కు లేఖవ్రాయనే లేదు

జులై 19 వ వ్రాసిన లేఖ తిరువాతి భారత ప్రధాని పంటిట్ నెహ్రూ అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్‌కు మళ్లీ లేఖ వ్రాయలేదని, కృష్ణమీనన్ కార్యాలయం నేడు ప్రకటించింది జులై 19 వ తేదీన ఎచిసన్‌కు వ్రాసిన లేఖ 20వ తేదీ నే పత్రికలలో ప్రచురింపబడింది

మధ్యభారత మంత్రివర్గ పునర్నిర్మాణం

గ్వాలియర్, జులై 25 మధ్య భారతదేశ ముఖ్య మంత్రి గోపీకృష్ణ విజయవర్గీయ, తన మంత్రి, వర్గాన్ని పునర్నిర్మించినట్లు యీ రాత్రి ప్రకటించాడు

కొత్తమంత్రి వర్గంలో, మాజీ ముఖ్యమంత్రి లీలాధర జోషీకూడా ఉన్నాడు ఇందూర్ గ్రూపువాళ్లెవరూ యిందులో చేర్చబడలేదు

షాంఘేరేవు మూసివేత

హాంకాంగ్, జులై 26 నిన్నయాంగ్సీ ముఖంవద్ద కానఏంటోనియో అనేపిలిప్పీన్ నౌకమైన్ పేలుడువల్ల మునిగి పోయినందున చైనాఅధికారులు షాంఘైరేవును మూసివేసినట్లు నేడిక్కడరేవు వ్యాపారస్తులు చెప్పారు

సైనికవ్యయం నిమిత్తం అమెరికాలో 500 కోట్లడాలర్లవరకూ పన్ను హెచ్చింపు

కాంగ్రెస్‌కు ట్రూమన్ అభ్యర్థన

వాషింగ్టన్, జులై 26 వ్యక్తుల ఆదాయం పైనా, వ్యాపారసంస్థల ఆదాయంపైనా పన్ను హెచ్చిస్తూ, 500 కోట్లడాలర్లన రాబట్టుటకు, తక్షణం అనుమతించవలసిందిగా ట్రూమన్ అధ్యక్షుడు యివాళ కాంగ్రెస్‌కు విజ్ఞప్తిచేశాడు

సైనికావసరాల నిమిత్తం 1050 కోట్లడాలర్ల మొత్తాన్ని ట్రూమన్ వ్యయపరచదలచాడు. ఈ మొత్తంలో పన్నుల హెచ్చింపుద్వారా యిప్పుడు 500 కోట్లడాలర్లను సేకరించుటకుగాను, అధ్యక్షుడు కాంగ్రెస్‌కు యీ విజ్ఞప్తి చేశాడు.

సెనెట్ ఆర్థికసంఘాధ్యక్షునికి ట్రూమన్ లేఖవ్రాస్తూ, యిదివరకే ఆమోదింపబడి పన్నులబిల్లును, సత్వరచర్య సాధనకు ఉపయోగించవలెనని కోరాడు

యీ బిల్లు యిప్పుడు సెనెట్ ఆర్థిక సంఘవిచారణలో ఉన్నది

1950 లోనే కార్పొరేషన్ ఆదాయానికి వ్యక్తుల ఆదాయానికి యీపన్ను హెచ్చింపు వర్తించాలని అధ్యక్షుడు సూచించాడు.

"మన బడ్జెట్‌లో ఆయవ్యయాలు యిప్పటికీ పొంతనలేకుండా ఉన్నవి ఇలాంటి సమయంలో, అదనపు వ్యయం చేయవలసిన పరిస్థితి వచ్చింది కనక పన్ను హెచ్చింపడం అత్యవసర ద్రవ్యోల్బణ పరిస్థితి దాపురించకుండా ఆర్థికస్థైర్యం కూడా యీ పన్ను హెచ్చింపు అవసరం" అని ట్రూమన్ చెప్పాడు

అధ్యక్షుడు ట్రూమన్ కాంగ్రెస్‌కు యీ విజ్ఞప్తి పంపే ముందుగా సెనెటర్ జార్జి విలేఖరులతో మాట్లాడుతూ, 1948 లో రిపబ్లికన్ కాంగ్రెస్ చేసిన పన్ను పగ్గింపులన్నీ యిప్పుడు రద్దయిపోతవని, రెండవ ప్రపంచ యుద్ధానంతరం పన్నులన్నీ తిరిగి అమలులోకి వస్తాయని అన్నాడు.

ఇరుపక్షాలకు పాటిల్ విజ్ఞప్తి

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కె ఎల్ నరసింహారావు, మంతెన వెంకటరాజు, మరుపిల్ల చిట్టి, అల్లూరి సత్యనారాయణరాజు, కౌను బ్రహ్మానందరెడ్డి, కందుల ఓబులరెడ్డి, తిమ్మారెడ్డి, డా॥ కె వి స్వామి, పి వీరభద్రస్వామిగార్లు, మరి 10 మంది కాంగ్రెసువాదులు నేటివిచారణకు హాజరైనారు,

పాటిల్ విజ్ఞప్తి

పాటిల్‌గారు వారందరిని ఉద్దేశించి అందరు ఓర్పు వహించాలనియు, యిచ్చిపుచ్చుకునే సామరస్యభావంతో మెలగా

(8- వ పేజీ చూడుడు)

కమ్యూనిస్టునిర్మూలనచర్యలనుయథాప్రకారం సాగిస్తామని కృష్ణా డి.ఎస్.పి.

పార్టీ విధానంలో మార్పు ప్రకటన వ్యవధికోసం వేసిన ఎత్తు గడేనని అభిప్రాయం

విజయవాడ, జులై 25 భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఇటీవల తమ విధానములో మార్పును సూచిస్తూ చేసిన ప్రకటనను నమ్మటానికి వీలు లేదని, కమ్యూనిస్టుల విధానములో యదార్థమైన మార్పేమీ రాలేదని తమవద్దనున్న సమాచారాన్ని బట్టి అభిప్రాయపడుతున్నామనీ, ఆంధ్రజిల్లాలలో కమ్యూనిస్టు ప్రమాద నిర్మూలనకు నియోజితులైన అధికారులు చెబుతున్నారు.

ఆంధ్ర తెలంగాణాజిల్లాల కమ్యూనిస్టులు తమ హింసాకాండను కొనసాగించుటకే పథకం వేసుకున్నారని ఈ అధికారు లంటున్నారు

పుట్టూరిసుందరం మొదలైన కమ్యూనిస్టు నాయకులే కనక దనిపోకపోతే కమ్యూనిస్టుల హింసాకాండ ఇంకా ఉధృతంగా జరుగుతూనే వుండేదనీ, కమ్యూనిస్టుపార్టీ ఇటీవల ప్రకటించిన 'విధానము మార్పు' తమ సభ్యులను వీలైనంతమందిని జైళ్ళనుండి విడిపించి, ముందరి కార్యక్రమాన్ని వ్యవధి చేజిక్కించుకోటానికే గాని మరొకందుకు గాదనీ పోలీసు వర్గాలభిప్రాయ పడుతున్నారు

కమ్యూనిస్టుపార్టీ "విధానం మార్పు" ప్రకటన దృష్ట్యా పోలీసు చర్యలను తగ్గించదలచినదని మద్రాసు ప్రభుత్వమేమైనా ఆదేశించిందా అని యు పి ఐ ప్రతినిధి అడిగగా, కృష్ణా డి ఎస్ పి కె పింటో గారు, తమకట్టి ఆదేశమేమీ రాలేదని, కమ్యూనిస్టు నిర్మూలన చర్యలను యథాప్రకారం సాగిస్తూనే వుంటామనీ, పైగా కనీసం ఆంధ్ర తెలంగాణాలలోనైనా కమ్యూనిస్టులు తమ హింసాత్మక విధానాన్ని విడిచిపెట్టకోరని తనవద్ద దృష్టాంతము లున్నాయని చెప్పారు

అమెరికన్ సైనిక బలాల అభివృద్ధి బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం

ప్రెసిడెంట్ ట్రూమన్ సంతకమే తరువాయి

వాషింగ్టన్, జులై 25 రాగల 12 మాసాల కాలంలో సైనిక విధులగడువు తీరిపోయే 3 లక్షలమందికి మరొక సంవత్సరంపాటు సైనిక విధులు కలిగిస్తూ తయారుచేసిన బిల్లును అమెరికన్ శాసనసభవారు అధ్యక్షుడు ట్రూమన్ సంతకంకొరకు పంపారు సైనికబలాల పరిమితిని రద్దుచేస్తూ మరొకబిల్లు ఆమోదించబడింది

కొద్ది సంఖ్యగల రిజర్వు వైమానిక ముఠాలను యుద్ధానికి అయత్త పరుస్తున్నట్లు విమానశాఖ ప్రకటించింది నాకా శాఖ వారు రెండవ నాకాదళంలో ఒక భాగాన్ని కాలిఫోర్నియాలోని కెండిల్ టన్ కిచిలానికి రప్పిస్తున్నారు ఇటీవల మొదటి నాకా దళం ఇక్కడి నుంచే కొరియా యుద్ధానికి బయలుదేరింది.

పైరెండు బిల్లులు ఆమోదించ బడ డానికి పూర్వం జరిగిన తీవ్రమైన చర్యలో రిపబ్లికన్ సభ్యులు, కొరియాలో అమెరికా అపజయాలకు ఎవరు కారణం, ఏమిటి కారణమని అడిగారు

సాయుధ బలాల సంఘానికి అధ్యక్షుడైన కార్ల్ విన్సన్ సమాధానం చెబుతూ, యుద్ధం అయిగు వేల మైళ్ళ దూరాన జరుగుతూ ఉండడమే ముఖ్యమైన ప్రతిబంధకమనీ, కొరియాకు మనుష్యులనూ, ఆయుధాలనూ పంపడానికి సాధ్యమైనంత కృషి జరుగుతున్నదనీ అన్నాడు మూడవ ప్రపంచ యుద్ధం ఏకుణాన వచ్చినా రావచ్చునని, అమెరికా పశ్చిమంగా తన బలాలను నిర్మించు కొని దెబ్బ కాచుకోవాలనీ, దీనికి గాను ఇప్పుడున్న కార్యక్రమం ఎంతమాత్రం చాలదనీ, నాకా విమాన బలాలు ఇంకా అభివృద్ధి కావలనీ విన్సన్ సూచించాడు.

జర్మనీజపానులకు త్వరలోనే సమితిలో సభ్యత్వం

కార్యదర్శి ట్రిగ్వీలీ ఆశాభావం

లేక్‌సక్సెస్, జులై 25 ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ ఈవేళ ఇక్కడ ప్రసంగిస్తూ సంధి ఒడంబడికలు జరగగానే జర్మనీ, జపానులు త్వరలోనే ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వాన్ని పొందగలవని ఆశిస్తున్నామని అన్నారు నాగసాకీ మేయరు మొదలైన 53 గురు జపాను ప్రతినిధులు ట్రిగ్వీలీని ఈ విషయంలో దర్శించారు

వీరితో ట్రిగ్వీలి ఇంకా ఇలాగనన్నాడు "త్వరలోనే జర్మనీ జపానులతో చేసే సంధి ఒడంబడికలు పూర్తికావాలనీ, ఈ రెండు దేశాలకు ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం లభించగలదనీ ఆశిస్తున్నాను"

ఆహారమంత్రి వెళ్ళుతున్న రైలుపై రాళ్లు

మదరాసు ఆహారశాఖ మంత్రి శ్రీ సోమ విశ్వనాథం గారు తూనుకుడి పోవుచున్న రైలు, చెటుపటు కోడంభాకం స్టేషనులమధ్య వారి బండిపై ఎవరో రాళ్లు విసరగా అద్దములు పగిలినవి పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

రేషన్ హెచ్చింపాలి

మదరాసులో రేషను 7 అం పండికి 8 అంలకు పెంటనే హెచ్చించి, చీరటి బజారు వ్యాపారస్తులందరిపై చర్య గైకొనవలెనని ప్రభుత్వాన్ని కోరుచు ఒక తీర్మానం సమితివారు ముదల్యారు కార్పొరేషనులో అర్జంటు తీర్మానం ప్రతిపాదింప దలచిరి

ఏజంట్లు కావలెను

స్వతంత్ర ఇండియా చిట్ ఫండు

(రిజిస్టర్డు నం 1422)

లెప్పాకులం పోస్టు బాక్సు 343, తిరుచిరాప్పల్లి (దక్షిణ ఇండియా)

క్రొత్త చిట్

ఒక్కొక్క చందా	మొత్తం విలువ	మొత్తం బహుమతులు,
రు 0-8-0	రు 75,000	2001

ఒక టిక్కెటుమీద 4 డ్రెవ్వుడు

4 వ డ్రెవ్వు :
1 వ బహుమతి : కాసుదండ 1 2పేట్టి గొడుగు 1 గాజాం ఇతరుని నాగవల్లు 1 మొత్తం తూకం 61 వరసుడు
2 వ బహుమతి ఎడాల హెూల్డర్ కార్ విలువ రి 4 000/ | 300 అదనపు బహుమతులు : దోసకు
3 వ బహుమతి : డిటో రు 3 000/ | గోంగ పెడల్ రొక్కం బహుమతులు

స్వతంత్ర పోటీ బహుమతులు

— ఏజంట్లకు మంచి కమీషన్ యివ్వబడును జాబితా తంగ్లీపుతో వ్రాయవలెను ఏజన్సీకి దరఖాస్తు చేయుండి

ప్రొప్రయిటర్లు

వి ఆర్ ఎం మీనాక్షీసుందరం చెట్టియార్, టి ఎం శివరామకృష్ణపిళ్లై.

గంటల పంచాంగం

విక్రమ సం॥ నిజాషాఢ శు॥ త్రయో॥
1950 సం॥ జూలై 27 గురువారం
సు॥ త్రయోదశి ప 2-19 మూ ప 8-58 వర్జ్యం ఉ 7-24 ం 8-58 కు
శు॥ చతుర్దశి జూలై 28 శుక్రవారం
సు॥ చతుర్దశి ప 11-52 పూషా ఉ 7-10 వర్జ్యం ప 2-42 ల 4-13 కు

ఆంధ్రపత్రిక

విక్రమ సం॥ నిజాషాఢ శు॥ త్రయో॥
గురువారం

కాలక్షేపము

ప్రజాస్వామిక రాజ్యాలబాధ్యత

కొరియాయుద్ధము తుదిఘట్టమును చేరుటతో చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వము ఫార్మోజాపై దండయాత్రకు సన్నద్ధమగుటవలన రష్యా వ్యూహము స్వరూపము కొంతవరకు బహిర్గతమైనది కొరియాలో కమ్యూనిస్ట్ దురాక్రమణను ప్రతిఘటించుచున్న అమెరికన్ సేనలు ఉత్తర కొరియనుల పురోగమనమును నిలువరించి ఎదురుదాడి ప్రారంభించుటకు సిద్ధపడవలసిన సమయము ఏర్పడినది సమితి సర్వసేనాని జనరల్ డగ్లస్ మెక్ ఆర్థర్ భద్రతామండలికి సమర్పించిన నివేదికలో వ్యక్తము చేసినట్లు యుద్ధగతి ఇట్లుండునని చెప్పుట కష్టమైనప్పటికి కొరియాలో స్థావరము ను కోల్పోయిన అనంతరము సైనిక బలము ఎంత ఉన్నప్పటికిని, ఆయుధముల కొరత లేనప్పటికిని ఉత్తర కొరియనులను 38 వ అక్షాంశరేఖ అవతలికి తరిమివేయుట అసాధ్యమని అంగీకరింపక తప్పదు. కనుక కొరియా యందలి అమెరికనుసేనలు ఇప్పటికిని తమ వశమందున్న భూభాగమును కాపాడుకొనుట అవసరమగుచున్నది అందుకు అమెరికా తన యావచ్ఛక్తిని, సైనిక బలమును పూర్తిగ వినియోగించుకొనవలసియుండును అట్టి అవకాశము అమెరికాకు లేకుండ చేయుటే ఫార్మోజాపై కమ్యూనిస్టు చైనా దండయాత్ర ఉద్దేశ్యము

కొరియాలోకమ్యూనిస్టుదురాక్రమణను ప్రతిఘటించుటతో బాటు అమెరికా ఫార్మోజా రక్షణ బాధ్యతనుకూడ స్వీకరించెను చాంగ్ కై షేక్ ప్రభుత్వము ఫార్మోజానుండి చైనా భూభాగముపై దండయాత్ర చేయుటకు సన్నాహములు చేసిన కమ్యూనిస్టులు ముందుగనే ఫార్మోజాపై దండయాత్ర ప్రారంభింతురని, అందువలన కొరియా యుద్ధము ఇతర ప్రాంతములకు వ్యాపించునని ట్రూమన్ అధ్యక్షుడు భావించి, ఆ దీవుల రక్షణ బాధ్యత అమెరికాదేనని ప్రకటించెను జాతీయ చైనా ప్రభుత్వము చైనా భూభాగముపై విమానదాడులను సైతము చేయరాదని అమెరికా అధ్యక్షుడు ఆదేశించెను

కమ్యూనిస్ట్ చైనా ఇప్పుడు ఫార్మోజాపై దండయాత్ర ప్రారంభించిన కొరియాలోని అమెరికన్ సేనలబలము తగ్గుటెగాక, ఇతర రాజ్యములు ముఖ్యముగ ఆసియా దేశములు కొరియాకు తమ సైనికదళములను పంపుటకు సందేహించును భద్రతా మండలి తీర్మానముప్రకారము సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ చేసిన విజ్ఞప్తికి ఇంతవరకు ఏ దేశము తృప్తికరమైన సమాధానము పంపియుండ లేదు మొన్నటివరకు ఇండోనీషియాలో పెద్ద ఎత్తున సైనిక చర్యలు సాగించిన హాలెండ్ కూడ కొరియాలో కమ్యూనిస్టు దురాక్రమణను ప్రతిఘటించుటకు సైనిక దళములను పంపజాలనని ప్రకటించెను దాదాపు అన్ని దేశములు ఇట్టి సమాధానమునే సమితి కార్యదర్శికి పంపెను ఒక్క తాయిలాండ్ మాత్రము 4000 సైన్యమును పంపుటకు సిద్ధముగనున్నట్లు ప్రకటించెను

ఈ సమాధానము లన్నింటిని గమనించిన, ఒక్క అమెరికాతప్ప మరి ఏ దేశము కొరియా యుద్ధ ప్రాధాన్యమును గుర్తించలేదని చెప్పక తప్పదు సమితిగాని, అమెరికాగాని కొరియా అంతర్యుద్ధములో ప్రమేయము కల్పించు కొననంత వరకు సమితి సభ్యత్వ దేశములు ఎట్టి విధానమును అనుసరించినను ఇబ్బందిలేదు కాని ఈ దేశములన్నియు భద్రతామండలి తీర్మానములను అమోదించి వాటిని అమలు జరుపుటలో వెనుకంజ వేయుటవలన ప్రచ్ఛన్నముగ సమితివిచ్ఛిత్తికి దారి తీసినవగుచున్నవి.

యథార్థమునకు బ్రిటన్ గాని ఫ్రాన్సుగాని కొరియా రంగమునకు పదాతి దళములను పంపగల స్థితిలో లేవు. అందుకు ముఖ్యకారణము, మలయా, హాంగ్ కాంగ్ లందు బ్రిటన్, ఇండో-చైనా యందు ఫ్రాన్సు. తమ అపేక్షలను రక్షించుకొనవలసి యుండుటె. ఆ దేశములు ఈ వలసలను వదులుకొనుటకు సిద్ధముగనున్న వాటి రక్షణకు అట్టే ఉంచిన సైనికదళములను కమ్యూనిస్టు దురాక్రమణను ప్రతిఘటించుటకు వినియోగింపవీలయ్యేడిది ఆసియాలో కమ్యూనిజం ఇంతగ బలపడుటకు అవకాశము ఉండెడిది గాదు

కమ్యూనిస్టుచైనా ఎత్తులను పరిశీలించిన, దాదాపు ఆసియా అంతటా కమ్యూనిస్టు గెరిల్లా చర్యలు పెద్ద ఎత్తున ప్రారంభముకాగలవని గ్రహింపవలసియున్నది భారత కమ్యూనిస్టులుకూడ ఇంతవరకు వ్యకులపై జరుపుచున్న హింసాచర్యలను విరమించి ప్రభుత్వముపైనను, సంఘముపైనను సమష్టిచర్యలు జరుపుటకు సమాయత్త మగుచున్నట్లు భావింపవలెను

ఈ పరిస్థితులలో సమితి దేశములు కొరియాలోని సైనిక దళములను వృద్ధిచేసి ఎదురుదాడులు జరుపగల పరిస్థితిని కల్పించుటకేగాక, ఇతర ప్రాంతములందు ప్రారంభము కాగల దురాక్రమణల ప్రతిఘటించుటకును సిద్ధము కావలసి యున్నది

మూడేళ్లస్వాతంత్ర్యం

ఏ ఐ సి సి గ్రంథప్రచురణ

న్యూఢిల్లీ, జూలై 25 "స్వాతంత్ర్యం వచ్చినమూడేళ్ళు" "ప్రధానమంత్రుల సమీక్ష" అనే శీర్షికలతో ఏ ఐ సి సి కార్యాలయం రెండుపుస్తకాలను తయారు చేస్తోంది వానికోసం కాంగ్రెస్ మహాసభ జరిగేవాటికి ఇదివెలువడుతుంది ఈ మూడేండ్లలోను దేశంపాధించిన పురోగమనం అంతా మొదటిపుస్తకంలో స్థూలంగా వర్ణింపబడుతుంది కేంద్రంలోను రాష్ట్రాలలోను కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రత్యేకంగా చేసిన పనులనుగురించి ప్రధానమంత్రులచేత స్వయంగా వ్యాసాలువ్రాయించి ఈ రెంటినిపుస్తకంలోవాటిని ప్రచురించటం అవుతుంది కాంగ్రెస్ మహాసభ సందర్భాన ప్రధానమంత్రులచేత ఈ విధంగా సమీక్షలు చేయించటం ఇదే ప్రథమపర్యాయం

బొంబాయి బ్లాక్ మార్కెట్ లో విక్రయించే ధాన్యం

దినకరరావు దేశాయి ప్రకటన

బొంబాయి, జూలై 25 బ్లాక్ మార్కెటు ధాన్యం బొంబాయిలో కుప్పతిప్పలుగా దొరుకుతుందని కొన్ని పత్రికలు ప్రచురించిన వదంతి నిజంకాదనీ, బొంబాయిలో రోజుకు 1000 టన్నుల ధాన్యము వాడకం అవుతూ ఉన్నదనీ, మహాఅయితే బ్లాక్ మార్కెట్ లోకి వచ్చే పరుకు ఇందులో పదోవంతు ఉంటుందనీ బొంబాయి సివిల్ సప్లై శాఖమంత్రిదినకరరావు దేశాయిగారు ఈ నేళఅన్నారు బొంబాయిహోటళ్లలో ఆహార పదార్థాలకు విపరీతమైన ధరలు వసూలు చేస్తున్నారని, ధరలు తగ్గించడానికి ప్రభుత్వం తగిన చర్య జరపవలని చూస్తున్నదని ఆయన అన్నాడు

అణుయుద్ధం: పౌరరక్షణ

బ్రిటిష్ ప్రభుత్వ కరపత్రం

లండను, జూలై 25 అణుయుద్ధం జరిగితే పౌరరక్షణ ఏవిధంగా ఉంటుందో వివరిస్తూ బ్రిటిషు ప్రభుత్వంవారు నేడొక పుస్తకం ప్రచురించారు "అణుయుద్ధము ప్రాథమిక శిక్షణ" అని దీనిపేరు ఇది పౌరరక్షణశాఖా ప్రచురణ అణువుబాంబుల ఫలితంగా జరిగేగాయాలు మొదలైనవి చికిత్స చేయడానికిగాను ప్రత్యేక పౌరరక్షణ దళాలను ఏర్పాటు చేస్తామనీ, దానికి సంబంధించిన ప్రచురణ వెలువరుస్తామనీ హోంశాఖా సహాయ కార్యదర్శి సోమవారంనాడు కామన్స్ సభలో తెలిపిఉన్నాడు

జపానపై ప్రయోగించినటువంటి అణువు బాంబు బ్రిటిషుగడ్డానికి పైగా గాలిలో పేలినట్లయితే, అది పేలినస్థలానికి అన్ని వైపులా పైబుమారంగల వలయంలో 80 వేల ఇళ్లు నాశనమవుతవనీ, ఈ వలయానికి వెలుపల 1 న్నర మైళ్ళమారంలో మరి 85 వేల ఇళ్ళకు పెద్ద మరమ్మతులు అవసరమవుతవనీ, ఈ ప్రాంతంలోనే 50 వేలు లగాయతులకు ఇళ్ళవరకూ చిన్న మరమ్మతులవుతవనీ, 2½ మైళ్ళ వలయంలో 4 లక్షలమంది నివసించే ఇళ్లు దెబ్బతింటాయనీ ఈపుస్తకం చెబుతున్నది

పౌరరక్షకదళాలవారు ప్రత్యేకంగా గాలి పీల్చే సాధనాలనూ, బంటికీ, చేతులకూ, కాళ్ళకూ ప్రత్యేకపు తొడుగులను ధరించి రేడియం కిరణప్రసారాన్ని కొలిచే పాంబనీషన్ ప్రమాణంగల సాధనాలను ఉపయోగిస్తారు ఇంకా సులభమైన సాధనాలను ఆస్పత్రులలో ఉపయోగించివ్యక్తులూ, వారి దుస్తులూ ఏపాటి ప్రసారానికి పరిఅయినదీ కని పెడతారు

ప్రమాదకరమైన ప్రసారంవల్ల కలిగిన కణాలనూ, ప్రాథమిక చికిత్సలనూ, శాశ్వతికి వ్యాధి నివారణోపాయాలనూ ఈ పుస్తకం వివరిస్తున్నది

ముందు జాగ్రత్తలేని పక్షంలో చాలా ప్రమాదం ఉన్నప్పటికీ, తగురక్షణ ఏర్పాట్లు చేయటం అసాధ్యం కాదనీ, కిందటియుద్ధంలో దొడ్లలో అమర్చిన షెల్టర్లు పనికి వస్తవనీ, గామా కిరణాలు చాలా తీక్షణమైనవైనప్పటికీ ఈ షెల్టర్లు వాటిఉద్ధృతాన్ని తగ్గించగలవనీ, గామా కిరణాలను ఆపడంలో కొయ్యకంటె ఇటుకలూ, కంకరా అధికమైన శక్తిగలవనీ ఈ పుస్తకం చెబుతున్నది

అట్లీ ఉపోద్ఘాతం

బ్రిటిష్ ప్రధాని అట్లీ ఈ గ్రంథానికి ఉపోద్ఘాతం వ్రాస్తూ, అంతర్జాతీయంగా అణుశక్తి కంట్రోలు సాధ్యం కానందుకు రష్యాను నిందించాడు.

"అణ్వస్త్రాలదాడి యొక్క ఘోరఫలితాలను అనుభవించే అవసరం ఉండదనే మన ఆశ అణువు బాంబు ప్రహ్మాండమైన శక్తిని పరిశ్రమలకూ, మానవసేవకూ వినియోగించాలి, విధ్వంసానికి వినియోగించరాదు

"ఎప్పటికైనా అణుశక్తిని అంతర్జాతీయంగా కంట్రోలుచేసే ఆశ లేకపోలేదు" అని అట్లీ అన్నాడు.

ఇంగ్లండులోనూ, వేల్స్‌లోనూ కలిసి 81,809 మంది పౌరరక్షకులు లున్నారనీ, వారిలో 9,621 మంది స్త్రీలనీ, మార్చిలగాయతూ 7,160 మంది కొత్తగా నియోగింపబడ్డారనీ వారిలో 2,860 మంది స్త్రీలనీ, జనవరి ఫిబ్రవరి మాసాలలో సెలకు 1500 మంది చొప్పున పౌరరక్షకులు చేర్చుకోబడినారనీ ఇప్పుడు సెలకు 2800 మంది చొప్పున చేరుకోబడుతున్నారనీ హోంశాఖవారు నేడు ప్రకటించారు.

కృష్ణానదిలో పరదుల సూచన

12.7 అడుగులకు నీటి మట్టం పెరుగుదల

15 అడుగుల వరకూ నీటిమట్టం పెరిగే సూచన ప్రజలకు హెచ్చరిక

విజయవాడ, జూలై 26 గత మూడు రోజులనుండి పెరుగుతున్న కృష్ణానది నీటిమట్టం నేడు ఆనకట్టకు పైకివచ్చి 12.7 అడుగులవద్ద నిలిచింది వచ్చే 24 గంటల్లో నీటిమట్టం 15 అడుగులకు లేస్తుందని కర్నూలునుండి పరిశోధనశాఖవారు వార్త పంపారు

కృష్ణ నీటిమట్టం పైకిలేస్తూ ప్రమాద సూచనలు కనిపిస్తూ ఉండటంవల్ల 'రివర్ కన్సర్వేన్సీ బట్టం' అనుల్లో కి వచ్చింది ప్రజలకు హెచ్చరికకూడా చెయ్యబడింది ఏగ్జిక్యూటివ్ ఇంజనీరు జి ఎ. వరసింహారావుగారు కన్సర్వేటర్‌గా పనిచేస్తున్నారు వీరు వరదనట్టులను జాగ్రత్తగా పరిరక్షిస్తున్నారు

బడుచున్నవి

"భీతికారణమేమియు లేదు దేశము నందలి యేభాగములోనైనను తొమ్మిదవ రోజున్నదను ప్రసంగము నిరాధారమైనది ఈ ప్రసంగమువల్ల ధాన్యమును దాచుటకు, విశేషలాభములు గాంచుటకు అవకాశ మేర్పడుచున్నది ఇట్టిప్రసంగములవల్ల మనపేంపరిస్థితి నివారింప గోరుచున్నాము ఆ పరిస్థితియే యేర్పడగలదు"

'క్షామభీతి అవసరం'

దేశ ఆహార పరిస్థితిపై కేంద్రమంత్రి మున్షీ సమగ్ర సమీక్ష

న్యూఢిల్లీ, జూలై 25 "భయమునకు కారణ మేమియు లేదు దేశమునందలి ఏ భాగములోనైనను క్షామము కలుగనున్నదను ప్రసంగము నిరాధారము. ఆహార పదార్థములను దాచుటకును, వరకులు విశేషలాభములు గుంజుటకును యిట్టి ప్రసంగము తోడ్పడును ఎట్టి పరిస్థితిని మనము వారింపగోరుచున్నామో అట్టి పరిస్థితియే ఈ ప్రసంగమువల్ల యేర్పడును" అని భారత ప్రభుత్వ ఆహారశాఖమంత్రి శ్రీ కే ఎమ్. మున్షీగారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు

బీహారులో 6 ఆకలిచావులు సంభవించెనని ఆ రాష్ట్రీయప్రభుత్వము తెలిపెనని, పరిస్థితులు అదుపులో నున్నవని తరువాత బీహారు ప్రభుత్వమువారు హామీ ఇచ్చిరని ప్రకటన తెలుపుచున్నది

ప్రకటన పూర్తిపాఠము

ఆహారశాఖమంత్రి గావించిన ప్రకటన యిట్లున్నది

దేశమువందలి కొన్ని ప్రాంతముల ఆహార పరిస్థితినిగూర్చి పత్రికలలో నేను ప్రకటనలు చూచియున్నాను అజ్ఞానజనితములైన ఈ ప్రకటనలు ప్రజలకు భయము కలిగించునట్టివిగా నున్నవి ఆహారపదార్థములను దాచుటకును, తత్ఫలితముగా ధరలు పెరుగుటకును ఈ ప్రకటనలు కారణభూతమైనవి

నిజ పరిస్థితి యేమనగా ముఖ్య రాష్ట్రాలలోని ప్రాంతములలో యిదివరకెన్నడును లేనంతి ఎక్కువగా గోధుమల సేకరణ జరిగినది విదేశములనుండి ఎక్కువగా గోధుమలను దిగుమతి చేసుకొనుటకు గూడ యేర్పాట్లు జరిగినవి ఈ రెంటివల్ల గోధుమల సప్లయి పరిస్థితి బాగుగా నందును

బియ్యపు సేకరణ కొన్ని ప్రాంతములలో అసంతృప్తికరముగా నుండుటచేత సప్లయిలు చాలా తగినవి. బియ్యం ముఖ్య ఆహారంగా గల ప్రాంతములలో బియ్యపు నిరాకరిస్తు సూచనలు లేక పోవుటచేత మద్రాసు, పశ్చిమ బెంగాలు, బీహారులలో కష్టములు ఉత్పన్నమైనవి ఈ కష్టములను తొలగించు ఆ రాష్ట్రీయ ప్రభుత్వముల వారు గోధుమలు, ముతి కధ్యాయు సప్లయి చేయుదున్నారు ముఖ్యముగా అసామ్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశముల నుండి యితర రాష్ట్రములకు బియ్యము ఎగుమతి యగుచున్నవి ఈ సంవత్సరమునకు అసామ్ దాదాపు ఒక లక్ష టన్నుల బియ్యము ఎగుమతి చేయవలసి యుండెగా యింతవరకు 10 వేల టన్నులకు కొంచెము హెచ్చుగా ఎగుమతి చేసియున్నది సేకరణ బాగా జరుగుతోజిలలో రాష్ట్రములో సంక్షోభము చెలరేగుట చేతను, సేకరణ గడువు విస్తారముగా పచ్చుట చేతను యింతి తక్కువగా తాము ఎగుమతి చేయగలిగిరని అసామ్ ప్రభుత్వమువారు తెలిపిరి

ఒరిస్సాలో సేకరణము అనుకొన్న ప్రకారము సాగుచున్నది. ఇప్పుడిది లోటు ప్రాంతములకు బియ్యము సప్లయి చేయుటకు ముఖ్య రాష్ట్రముగా నున్నది ఒరిస్సా యిదివరకే లోటు ప్రాంతములకు దాదాపు ఒక లక్ష టన్నుల బియ్యము సప్లయి చేసినది ఈ సంవత్సరములో మధ్య ప్రదేశ్ ప్రభుత్వమువారు లోటు ప్రాంతములకు 2,50,000 టన్నుల బియ్యమును సరఫరా చేయవలసి యుండగా యింతవరకు వారు దాదాపు 1,10,000 టన్నులు మాత్రమే ఎగుమతి చేసిరి రాబోవు ఖరీఫ్‌యిల్ పంట లోపుగా యింకా 50 వేల టన్నులు వారు ఎగుమతి చేయవచ్చును

బీహారులో ఆరు ఆకలి మరణములు

బీహారులో ఆరు ఆకలి మరణములు సంభవించినట్లు ఆ రాష్ట్రప్రభుత్వము తెలిపెను నిరంతర ధారాపాత వృష్టిల్లను వరదల్లు సప్లయి ఆగిపోవుటవల్లను తీగురణములు సంభవించినవి లక్ష్యములో పగము కంటె తొక్కువగా బీహారు ప్రభుత్వము వారు సేకరించగలిగి పోయిరి దీనికి తోడు ధరలు హెచ్చుగా గలుగుటను ఈపరిస్థితి నెగుర్కొనుటకు కేంద్రప్రభుత్వమువారు బీహారుకోటాను 20 వేలటన్నులు పెంచిరి స్పెషల్ ట్రెయినులు లోటుప్రాంతములకు బియ్యం తీసికొనివస్తున్నది పరిస్థితులు అదుపులో నున్నవని బీహార్ ప్రభుత్వమువారు వాపు హామీయిచ్చి యున్నారు

పెప్సూలోను, పంజాబులోను గోధుమల సేకరణ బాగా జరిగినది తమకు మిగులు ధాన్యములో యింకా 46 వేల టన్నులు యిచ్చు నూదనను పెప్సూ ప్రభుత్వమువారు గాంచిరి పంజాబు తమిమిగుళ్ళ యింక 87 వేలటన్నుల నిచ్చు నూదనను గాంచి చెనుఇంతే గాక కేంద్రప్రభుత్వము వారు బాగ్దాదము చేసిన 15 వేల టన్నుల గోధుమ బిత్తనములను తమ కివ్వవలెనని కోరకుండుటకు పంజాబు అంగీకరించినది ఈరెండు ప్రాంతముల లోను యింతవరకు 2,25,000 టన్నులు మిగిలి నవని ప్రకటితమైనది వారి ఎగుమతిలోటాకంటె ఇది 1,25,000 టన్నులు హెచ్చు ఉత్తర ప్రదేశము గత సంవత్సరము సేకరించిన దానికంటె యీ సంవత్సరము చాలా తొక్కువ గోధుమలు సేకరించినది ఉత్తర ప్రదేశ్ ఎగుమతి చేయవలసియుండిన బియ్యములో 45 వేల టన్నులు తక్కువ ఎగుమతి చేసెను పిటన్నిటి మూలకముగా బియ్యము తిను లోటు ప్రాంతముల ఆహార బడ్జెట్లు తారుమారైనవి బెంగాలు పరిస్థితిని నిన్న సేనన, ఆ రాష్ట్ర ప్రధాన మంత్రియగు శ్రీ సింహాలోకము గావించితిమి యీ సింహాలోకమును బట్టి సద్యో అవసరములకు తగినంత ధాన్యము ఆ రాష్ట్రములో నున్నదని తేలినది. ఆ రాష్ట్రములో సేకరణ జరుగుచున్నది తొక్కువ ధాన్యమును సేకరించుటకు తీవ్ర ప్రయత్నములు జరుగుచు వచ్చుచుండెను ధూములను జనపథార పేద్యము క్రిందికి మరల్చుటవల్ల పశ్చిమ బెంగాలుకు లోటు వచ్చే యెడల ఆ లోటును కేంద్రప్రభుత్వమువారు భర్తీ చేసెదరు అదుర్దాకు కారణము లేదు పశ్చిమ బెంగాల్ అధికారులలో కలిసి పరిస్థితులను పరిశీలించుటకు ఆహారశాఖా కార్యదర్శి రేపు కలకత్తాకు వెళ్లుచున్నాడు.

మదరాసు రాష్ట్రములో గతసంవత్సరము కొన్ని ప్రాంతములలో వానలుకురియకపోవుటవల్ల క్షామస్థితి యేర్పడెను ఈ కారణముచేత మదరాసుకు కోటాయించిన ధాన్యమునుమాడు లక్షల టన్నులనుండి రక్షటన్నులవరకు పెంచవలసివచ్చెను ఈ కోటా హెచ్చింపులో కొంతమాత్రమే బియ్యమునుచేత మదరాసు రేషనుకు కి పౌండ్సులనుండి 7 పౌండ్సులకు తగ్గించవలసిన దయ్యెను తమకు తొక్కువ ఆహారము కావలెనని బొంబాయి, హైదరాబాదు ఇంకా ఇతరరాష్ట్రములనుండి విజ్ఞప్తులు వచ్చినవి ఈ విజ్ఞప్తులజాగ్రత్తగా పరిశీలింపవలసియున్నవి

నెహ్రూ శాంతి సూచన

నీగ్రో ప్రొఫెసర్ల సమర్థన

న్యూయార్క్, జూలై 25 దాదాపు పందమంది నీగ్రో రచయితలు, ప్రొఫెసరు ట్రేడ్ యూనియన్ నాయకులు కలిసి, నెహ్రూ శాంతి ప్రతిపాదనను అంగీకరించవలసినదని అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇచ్చిన ప్రకటనను ఆఫ్రికన్ వ్యవహారాల సంఘం నేడు జారీ చేసింది

కొరియాలో అమెరికా తన ప్రమేయాన్ని వగులుకోవలసిందని, జాతీయ స్వాతంత్ర్యంకోసం వలసరాజ్య ప్రజలు పాడిస్తున్న పోరాటాన్ని వలహీనపరచబద్దినిగూడా వీరు ఈ ప్రకటనలో అమెరికాను కోరారు

కొరియా రంగానికి ఆస్ట్రేలియన్ సేనలు

దాన్‌బెరా, జూలై 26 కొరియా రంగానికి ఆస్ట్రేలియన్ భూసేనలు పంపబడతవని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడ్డది. ఆస్ట్రేలియన్ విమానబలాలు చాలా రోజులనుంచీ కొరియా పోరాటంలో పాల్గొంటున్నవి

దక్షిణ కొరియాకు న్యూజీలాండ్ సేనలు

వెలింగ్టన్ (న్యూజీలాండ్) జూలై 26: న్యూజీలాండ్ భూసేనలు కొరియారంగానికి పంపబడతవని ప్రధాని సిడ్నీహోలాండ్ నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రకటించాడు.

అమెరికన్ సైనికకార్యాలయం(కొరియా), జూలై 26 ఇప్పటి వరకూ తెలుస్తున్న వార్తలను పట్టి కొరియా యుద్ధరంగం ఈ క్షణ విధంగా ఉన్నది

న్యూజీలాండ్ బటాలా ఫిరంగి దళాన్ని పంపుతుందనీ, యుద్ధరంగానికి వెళ్ళటానికి సిద్ధపడేవారిని రెపటిపంచి రెక్రూట్ చేస్తారనీ ప్రధాని హోలెండ్ తెలియజేశాడు.

న్యూజీలాండ్ కొరియా యుద్ధానికి రెండు ఫ్రిగేట్ (చిన్నరకపు యుద్ధనౌకలు) అను పంపి ఉన్నదనీ, పరిస్థితులు విషమించటం వల్ల భూసేనలను పంపవలసి వచ్చిందనీ ఆయన విశదీకరించాడు.

టర్కీ సహాయం

45 వందల మంది సైనికులను పంపడానికి నిర్ణయం

అంకారా, జూలై 25 దక్షిణకొరియాకు సహాయానికై జనరల్ మెకార్థర్‌కు 4 వేల 5 వందల మంది సైనికులను పంపించాలని టర్కీ ప్రభుత్వం ఈ నేళ రాత్రి నిర్ణయించిందని ఇక్కడి అధికార వర్గాలు భావిస్తున్నారు తరవాత ట్రిగ్వీలీకి ఈవిషయంలో పంపిన తంతివార్తనుబట్టి ఇది అధికారరీత్యా కూడా గ్రహింపబడింది సైనికుల సంఖ్యతప్ప ఇందులో మిగిలిన వివరాలేవీ లేవు అత్యవసరంగా జరిపిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయం నిర్ణయించబడినది కొందరు మంత్రులు ప్రత్యేక విమానాలమీద వచ్చి ఈ సమావేశానికి హాజరైనారు

సైన్యం పంపలేమని క్యూబా సమాధానం

హవానా, జూలై 25: క్యూబాప్రీటు మంత్రి ఎలోయిస్టో డిహిగో ఈనేళ విద్యా రాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి ఒక తంతి వార్త పంపిస్తూ దానిలో క్యూబా రక్షణకై సైన్యాలు దేశంలోనే ఉండాలనీ వాటిని కొరియాకు పంపించడానికి వీలు లేదనీ, అయితే ఈవిషయంలో చెయ్యగల సహాయాన్ని గురించి చర్చించడానికి క్యూబా సిద్ధంగా ఉన్నదనీ, క్యూబా కొన్ని ముఖ్యమైన వస్తువులు పంపించగలదనీ అన్నారు.

కంట్రోళ్ళ రద్దు సభ

డి. ఇ. జైశ్యసంఘం యాజమాన్యమున 27 నే సా 5-30 గ మెయోరియలు హాలులో కంట్రోలు రద్దుకూర్చి బహిరంగ సభ జరుగును టి ప్రకాశంగారు అధ్యక్షత వహింతురు. పామి కంకటాచలంచెట్టి, కల్లూరి వీరభద్రశాస్త్రి కి ఆదిశేషు, పి. వి రామారావు గుప్త మున్నగువారు ప్రసంగింతురు.



పూసాన్ రేవుకు 75 మైళ్లలో

ఉత్తరకొరియన్ సేనలు

రైల్వే జంక్షన్ హడాంగ్ పతనం

అమెరికన్ సైన్య కార్యాలయం (కొరియా), జులై 26 "కొరియా దక్షిణతీరం వెంబడి తూర్పుదిశకు తోసుకుని వస్తున్న ఉత్తర కొరియన్ సేనలు ప్రధాన అమెరికన్ సప్లయిరేవు పూసాన్‌కి 75 మైళ్లలోకి వచ్చినవి అక్కడ ప్రధాన రైల్వే జంక్షన్ అయిన హడాంగ్‌ను అవి ఆక్రమించుకున్నవి," అని ఒక అమెరికన్ సైన్యోద్యోగి నేడిక్కడ ప్రకటించాడు.

న్యూయార్క్ రేడియో ప్రకటన

దక్షిణకోరియా ఆగ్నేయ తీరంలోని పూసాన్‌కి 70 మైళ్లవరకూ కమ్యూనిస్టుసేనలు తోసుకుని వచ్చినట్లు నేడు న్యూయార్క్ రేడియో ప్రకటించింది.

త్రిముఖ విజృంభన

టోకియో, జులై 26 ఇంకాతమ స్వాధీనంకాని దక్షిణ కొరియా శేషంమీద బలీయమయిన ఉత్తర కొరియన్ సేనలు ఈవేళ మూడు పక్కలనుంచీ దాడి చేస్తున్నవి. పశ్చిమరంగములోనూ, మధ్యరంగములోనూ తమ సేనలు ఇంకా వెనక్కి తగ్గవలసి వస్తుందేమోనని మెకార్థర్ నిన్నరాత్రి చేసిన ఒక ప్రకటనలో అంగీకరించాడు

దక్షిణ కొరియాలో వాలు గోవంతు మాత్రమే ఇప్పుడు కమ్యూనిస్టుల కాపుండా పోయింది ఉన్నది పోహాంగ్-టేగూ-పూసాన్ కలిపే త్రిభుజాకార ప్రాంతంలో అమెరికన్ సేనలు బడి రక్షణ పాగిస్తున్నారు ఈ రక్షణ త్రిభుజానికి మూడు పక్కల నుంచి ప్రమాదం ఏర్పడింది

మొదటి ప్రమాదం టేగూకి టేజాన్-టేగూ మార్గంమీద యాంగ్ డాంగ్ దగ్గర పోరాడుతున్న అమెరికన్ సేనలు నిన్న కమ్యూనిస్టు ఘాటికి నిలవలేక తిరోగమించినవి అమెరికన్ 24వ పటాలమూ, దానికి విక్రాంతి ఇవ్వటానికి వచ్చిన మొదటి అమెరికన్ అశ్వికదళము కూడా టేగూకీడ్డుమీద తిరోగమిస్తున్నవి. ఈ రంగంలో అమెరికన్ సేనలు ఇంకా తిరోగమించవలసి రావచ్చునని మెకార్థర్ నిన్నరాత్రి ప్రకటనలో వివరించాడు.

కమ్యూనిస్టుల రెండవ దాడి పైరృతి ప్రాంతాన్ని ఆక్రమించుకుని తూర్పుగా తిరిగిన వేపలచేతి జరపబడుతున్నది. టేగూ, పోహాంగ్‌ల దగ్గరే అమెరికన్లు ఎక్కువ బలాన్ని నిలిపి శక్తికొలది రక్షిస్తున్నారు కాపెట్టి చిప్పను పైన పొడవటం కష్టమయినప్పటికీ అడుగున పొట్టలో పొడవటం సులభమయి నట్లే అమెరికన్ రక్షణ శ్రేణిని అడుగునుంచి కొట్టటం మేలని కొరియన్లు ఈ దాడిని జరుపుతున్నారు.

తూర్పు తీరాన ఉన్న అమెరికన్ స్థావరం పోహంగ్ మీదికి కూడా కొరియన్లు తోసుకుని రావటం అమెరికన్ రక్షణ శ్రేణికి మూడవ ప్రమాదంగా పరిణమించింది

పైరృతి రంగంలో కొరియన్లు సుంచాన్ రేవుమీదుగా పూసాన్ మీద దెబ్బతీయ ప్రయత్నిస్తారు పూసాన్ నుంచి సుంచాన్‌కి రైలుమార్గం, రోడ్డు కూడా ఉన్నది

యాంగ్ డాంగ్ దగ్గర తిరోగమనం

యాంగ్డాంగ్ దగ్గర నిన్న జరిగిన పోరాటంఇంతవరకూ కొరియాలో జరిగిన అతిథయంకర పోరాటాల్లో ఒకటి కొరియన్ ఘాటికి తట్టుకోలేక చిరరక్షు అమెరికన్లు అక్కడ నుంచి తిరోగమించారు అమెరికన్ 24వ పటాలం స్థానంలో 4 రోజుల కిందట రంగంలోకి దిగిన మొదటి అశ్వికదళం తిరోగమించకుండా అడ్డు పెటటానికి కొరియనులు ప్రయత్నించారు కాని అది తిప్పించుకుని బయటపడ్డది అలమీద అలమోస్తరుగా కమ్యూనిస్టుటాంకులు, పదాతులు వచ్చి అమెరికన్ల పరాజయానికి కారణమైనవి అమెరికనులు అగ్నివర్షాన్ని కురిపిస్తున్నా, కొరియన్ పదాతులు గుంపులు గుంపులుగా వచ్చి మీదపడటంవల్ల అమెరికనులు తిరోగమించక తప్పలేగు

యాంగ్ డాంగ్ పతనంతో టేగూ దారిలో ఉన్న ప్రధాన అటంకాలు తొలగిపోయినట్లే చెప్పవచ్చును

యాంగ్ డాంగ్‌కి ఈశాన్యంగా ఉన్న హోంచాంగ్ కొరియన్ సైనిక సమూహాలు కనిపించగా అమెరికన్ విమానాలు దాడిచేసినవి పైరృతి రంగంలో కూడా కొరియన్ సేనల మీద అమెరికన్ విమానాలు దాడి చేసినవి

అమెరికన్ పటాలం హతం?

ఉత్తర కొరియన్ సర్వసేనాని జనరల్ కింగర్ పెన్ తమ సేనలకు ఒక సందేశం ఇస్తూ, జులై 20 వ తేదీన టేజాన్‌పై జరిగిన పోరాటంలో అమెరికన్ 24 వ పటాలం తుడిచి పెట్టబడినదని ప్రకటించాడు ఈ సందేశం పెంగ్ రేడియో నుంచి ప్రసారం చేయబడినది. వందల కొలది అమెరికన్ సైనికులు ఖైదీలుగా పట్టుకో బడ్డారనీ, చాలా యుద్ధ సామగ్రి పట్టుబడ్డదని కింగర్ పెన్ చెప్పడించాడు ఖైదీలుగా పట్టుబడ్డ అనేకమంది అమెరికన్ అధికారుల సైనికుల పేర్లను ఉత్తర కొరియన్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించినది

కమ్యూనిస్టు విమాన దాడి

అమెరికన్ అగ్రదళాల మీద కమ్యూనిస్టుల విమానాలు మొదటి సారిగా నిన్న దాడిచేసినవి మధ్య రంగానికి చెందిన హోంచాంగ్ సమీపంలో రెండు కొరియన్ విమానాలు అమెరికన్ సేనలమీద దాడి చేసినవి. మధ్యరంగంలోని సప్లయిమార్గాల మీదకూడా కమ్యూనిస్టులు దాడిచేసినట్లు అమెరికన్ అధికార ప్రకటనిన్న మొదటి సారిగా అంగీకరించింది ఉత్తరకొరియన్‌లు మాత్రం తాము చాలకోటలనుంచి జయప్రదంగా దాడులు జరుపుతున్నామని ప్రకటిస్తూ వచ్చారు

ఇంకాతిరోగమనం తప్పకపోవచ్చు

జనరల్ మెకార్థర్ నిన్నరాత్రిచేసిన ప్రకటన యుద్ధాన్ని గురించి ఈ క్రిందిఅంశాలు చెల్లడిస్తున్నది

"యాంగ్ డాంగ్‌నుంచి టేగూకు పశ్చిమ రోడ్డుమీద అమెరికన్ సేనలుఇంకా ఉపసంహరించుకోవలసి రావచ్చును. ఎన్నోసార్లు సంధించి నప్పటికీ అమెరికన్ విమానాలు సప్లయిమార్గాలమీద తీవ్రంగా దెబ్బతీసి నప్పటికీ కమ్యూనిస్టుల ఒత్తిడిపట్టిన, దక్షిణరంగాల్లో ఎక్కువగానే వున్నది పశ్చిమతీరంలో కమ్యూనిస్టుసేనలు ప్రతిఘటన అనేదిలేకుండా నిరాఘాటంగా సంచరించినవి

పశ్చిమరంగంలోను, దక్షిణరంగంలోనూ కమ్యూనిస్టుల 1-వ 3-వ 6-వ 7-వ 8-వ పటాలాలు పోరాడుతున్నవి తూర్పురంగంలో పోరాడుతున్న 5-వ పటాలాన్ని కొంగూకి ఉత్తరంగా ఒకమైలు వెనక్కి మిత్రసేనలు పెట్టినవి ఇంకా వివరాలు తెలియటంలేదు. కమ్యూనిస్టులకు 48 యాక్ ఫైటర్ విమానాలు, 22 ఐ ఎల్ 10 రకపు విమానాలు ఉన్నవి

అమెరికన్ విమానాలు క్షేత్రస్థావరాలమీద విధ్వంసక దాడులు జరపటం స్వసేనలకు అండగా నిలవటం మొదలైన చర్యలను జరుపుతునే ఉన్నవి

"కొరియారంగంలో పెద్ద ప్రమాదం పైరృతి దిక్కునుంచి తూర్పుగావస్తున్న కమ్యూనిస్టులవల్ల ఏర్పడుతున్నది. అందుకల్ల ఈదాడిని ఎట్లాగైనా అరికట్టే నిమిత్తం బ్రిటిషు, అమెరికన్ విమానవాహక నౌకల మీద ఉన్న విమానాలు 24 గంటలు విశ్రాంతంగా దాడులు జరపవలసినదని జనరల్ మెకార్థర్ ఉత్తరవు చేశాడు ఈవిధంగా దాడులు జరుగుతున్నట్లు వార్తలు వచ్చినవి దక్షిణ తీరంలోవున్న విమానవాహక నౌకలు 44 విమానాలను పంపి దాడి జరిపిస్తున్నవి

యాంగ్‌డాంగ్ వద్ద 3 మైళ్ల తిరోగమనం

మెకార్థర్ కార్యాలయం (కొరియా), జులై 26 మధ్యరంగంలో యాంగ్ డాంగ్ దగ్గర అగ్నేయానికి చొచ్చుకుని పోవటానికి ప్రయత్నిస్తున్న కొరియన్ సేనలు నేడు అమెరికన్ సేనలమీద చాల తీవ్రమైన దెబ్బలుకొడుతున్నవనీ, అయితే కాటిఘటితం ఇంకా తెలియలేదనీ సైనికవర్గాలవారు తెలియజేస్తున్నారు అమెరికన్ల ప్రథమ అశ్వికదళం యాంగ్ డాంగ్‌కి తూర్పుగా 8 మైళ్లు ఉపసంహరించుకున్నదనీ, 25 వ పటాలంమీద జరిగిన 3 దాడులు నష్టాలతో తిరగకొట్టబడినవనీ వారు చెపుతున్నారు.

కొరియన్ సముద్రంలో పోరాడుతున్న బ్రిటిషు నౌకలకు సింగపూర్ నుంచి వచ్చిన బ్రిటిషు విమానాలు తోడ్పడుతున్నవని బ్రిటిషు సైనికవర్గాలు నేడు ప్రకటించింది

యాంగ్ డాంగ్‌కి కొన్యాంగా ఉన్న హోంచాంగ్ దగ్గర దక్షిణ కొరియన్ సేనలు 500 మంది కమ్యూనిస్టులను వధించి కొంతి స్థలం ఆక్రమించు కున్నారని దక్షిణ కొరియన్ సైన్యం ప్రకటించింది దక్షిణ కొరియన్లు కానీ, అమెరికన్లు కానీ హోంచాంగ్‌కి ఉత్తరంగా ఎక్కడా లేరు. వారి స్థావరాలన్నిటిలోకి హోంచంగే ఉత్తరపు కొన

పోహాంగ్ మీద దాడి చేస్తున్న కమ్యూనిస్టుల మీద అమెరికన్ నౌకాదళం జరిపిన కాల్పుల వల్ల చాలా నష్టం జరిగినదని అమెరికన్ నౌకాదళ ప్రకటించింది జులై 24 వ తేదీన ఈ ప్రాంతంలో అమెరికన్ నౌకలు జరిపిన కాల్పులవల్ల దాదాపు 700 మంది కమ్యూనిస్టులు చనిపోయి నారట

అమెరికన్, ఆస్ట్రేలియన్ విమానాలు వందలవల మీదా, రైల్వే యార్డుల మీదా, గిడ్డంగుల మీదా దాడి చేసినవి కాని పైరృతి కొరియా అమెరికన్, బ్రిటిష్ విమానాలు విమాన వాహక నౌకలమీదనుంచి దాడి చేయటానికి వెళ్ళగా లక్ష్యాలేమీ కనిపించ నంగున చెప్పతో తగ్గ ఫలితాలేవీ రాలేదని అమెరికన్ ప్రకటన చెల్లడించినది

కొరియా యుద్ధరంగ స్థితి

అమెరికన్ సైనిక కార్యాలయం (కొరియా), జులై 26 ఇప్పటివరకూ తెలుస్తున్న వార్తలను పట్టి కొరియా యుద్ధ రంగం ఈ కింది విధంగా ఉన్నది

పశ్చిమం: పూసాన్‌కి 75 మైళ్లలో ఉన్న హడాంగ్ రైలు జంక్షన్‌ను ఉత్తర కొరియనులు పట్టుకొన్నారు, హడాంగ్‌కి ఉత్తరాన 35 మైళ్లలో ఉన్న హామ్యాన్ దక్షిణ కొరియనులు తిరిగిపట్టుకున్నారు

కొరియాలో అమెరికన్ సేన ఇంకా వెనుకకుతగ్గలేదు సూచన

లేక్‌సక్సెస్, జులై 25: "కొరియాలో జనరల్ మెకార్థర్ సేనలు సముద్రతీరాన 80 మైళ్ళ మేరకు చుట్టూ విస్తరించి ఉన్న ఒకప్రాంతానికి ఉపసంహరించుకోవలసిన పరిస్థితి ఏర్పడవచ్చును విశ్వరాజ్య సమితి సేనలు ఎదురు దాడి జరపటానికి తగినంతబలం సంపాదించుకు నేవరకూ— అంటే కొన్ని నెలలవరకూ కూడా— ఈ పరిమిత ప్రాంతంలోనే మెకార్థర్ సేనలు కాచుకుని ఉండవలసి రావచ్చును" అని ఒక అమెరికన్ సైనికోద్యోగి నేటిరాత్రి ఇక్కడ చెల్లడించాడు.

రాజీకి సూచన

పాటిల్ గారు పశ్చిమగోదావరి, గుంటూరు, మద్రాసు తీగాలాలను రేపు విచారించెదమని ఈ రాత్రి రాష్ట్ర సంగతులు అలోచించదలచెనని సూచించిరి గుంటూరుకు రంగాగారి పేరును పాటిల్ గారు సూచించిరి దానిపై ఎవరో ఆక్షేపించగా, గుంటూరు రంగాగారి జిల్లా అని తెలుపు తెలుసనీ, వారు ఉండటం తమకే ఇష్టములేదనీ పేరు పేర్ల సూచించుకోమనిరి.

రాష్ట్ర కాంగ్రెసు పక్షమున గుంటూరుకు లక్ష్మీనారాయణపుల్లెల రత్నయ్య, అమ్మయ్యగారి పేర్లు జిల్లా కాంగ్రెసు పక్షమున మంగి వెంకట్రావుగారి పేరు సూచింపబడి ఆమోదించబడెను

పశ్చిమగోదావరికి అల్లూరి సత్యనారాయణరాజు, తిరుపతిరాజు, మూగంటి బాపినీడుగారలు ఒక వర్గమున, రెండోవర్గమున కొమ్మారెడ్డి సూర్యనారాయణ, అల్లూరి బాపినీడు వీరమాదనేని వెంకటనారాయణగారి పేర్లు సూచింపబడి ఆమోదించబడెను

చెన్నపట్నమునకు గుంటూరి వరసింహారావు, తట్టా రాఘవాచారి, డాక్టర్ మ్యాగారి పేర్లు ఒక వర్గమునకు, రెండో వర్గమునకు ఎం కె వి రెడ్డి, హనుమంతిరావు, పాంబర్తి గారల పేర్లు సూచింపబడి ఆమోదింపబడెను

ఈ సంఘములలోని సభ్యులకు మాటలాడి కూడా లేనివో వారిని కలిసి, తాము మాట్లాడించి రాజీకి కృషిచేయగలమని పాటిల్ గారు హామీపొందిరి "మీరు రాజీకి సర్వాత్మనా యత్నించండి మీరు రాజీకి రానిచో ఆంధ్రరాష్ట్రము పేరు పంకిలమగునని కతధా హెచ్చరించుచున్నాను" అని పాటిల్ గారు తెలిపిరి

సా 8. 40 గ పాటిలుగారు ఆంధ్ర కాంగ్రెసువాదులకు పైరీతి విన్నపం ముగించి నాక, మా ప్రతినిధి సందర్శింపగా "వారంతా చాల సద్భావంతో సున్నారు రాజీ మార్గంలో గల విశిష్టతను గమనించెదరనిరి వారికి కాంగ్రెసులో ఆంధ్ర ప్రతినిధులు తప్ప యుందురని నమ్ముచున్నాను" నిలనుడిరి

విమానాశ్రయంవద్ద స్వాగతం

పత్రికావిలేఖరులతో తనకర్తవ్య వివరణ

ఆంధ్రకాంగ్రెసు తీగాదాల పరిష్కర్త, బొంబాయి మేయరుగా పాటిల్ గారు, మద్రాసు మేయరైన డా॥ చెరియన్ గారు ఒకే విమానంలో దిగిరి ఉభయులకు పలువురు పుష్పమాలలు సమర్పించిరి డా॥ అలగప్పచెట్టి, కమిషనరు సి నరసింహం, శ్రీమతి కుట్టి అమ్మాళ్, అమ్మగుగ్గిరాల బలరామకృష్ణమ్మ, మంగిన వెంకట్రాజు, కందుల ఓబులరెడ్డి, గొట్టుముక్కల రామచంద్రరాజు, పి తిమ్మారెడ్డి, డా॥ తెన్నేటి బలపతిరావు, అల్లూరి బాపినీడు, మూగంటి బాపినీడు, ఆలపాటి వెంకట్రామయ్య, ముల్లేశ్వరరావు, మేదూరి నాగేశ్వరరావు, మూకల వీరరాఘవయ్య, మగుపిల్ల చిట్టి, పోటూరి సత్యనారాయణ, వీరమాదనేని వెంకటనారాయణ, రామిరెడ్డి, బ్రాహ్మదరగారలు విమానాశ్రయములో స్వాగతి మొసగిరి

పాటిల్ గారికి ఆంధ్రకాంగ్రెసు పక్షమున పుష్పహారములు సమర్పించబడెను చాలమంది స్త్రీలు గూడా మద్రాసు మేయరు రాక సందర్భమున వచ్చిరి, 'నాతోబాటు మీ మేయరునుగూడా తీసుకొని వచ్చితిని' అని బొంబాయి మేయరు ఎస్ కె పాటిల్ గారు హాస్యమాడిరి

ఆంధ్రపత్రిక ప్రతినిధి పాటిల్ గారిని అభినందించగా పాటిల్ గారు ఇప్పుడు నేను చింతన చేయుచున్నది.

ఆంధ్రదేశమును గూర్చియే" అని తెలిపిరి కొంచెం విశ్రాంతి తీసుకొని పరకువాకంలో డా॥ అలగప్పగారి యింట తక్షణమే తమ విచారణను ప్రారంభించెదమనిరి

భట్టుగారిస్థానే తాను వచ్చుటగాదనీ, భట్టుగారు జరిపిన తతంగము అంతరము మిగిలిన వ్యవహారములను పరిష్కారము చేయవచ్చితిమని పాటిల్ గారు తెలిపిరి

పాటిల్ గారు పత్రికా ప్రతినిధులతో ఇటుల తెలిపిరి.

"కాంగ్రెసుఎడ భక్తి కార్యక్రమములు ఇంగితజ్ఞానము, సామాన్యముగా అందరికీ ఉన్నవి శీఘ్రగమనమలో నేను విశ్వాసము కలవాడను ఆంధ్ర దేశమువకుకూడా శీఘ్రగతిలో అంతే నమ్మకము ఉన్నదని విశ్వసించు చున్నాను ఉభయులకు శీఘ్రగమనమున వ్యవహరించిన రెండు రోజులలో వ్యవహారమును పూర్తి చేయ జూచుచున్నాను ఇందుకు హరిజనోద్ధారులు అడ్డుపడినా సెప్టెంబరు 12 వ తేదీన కాంగ్రెసు సభ జరిగి తీరవలసినదే. ఈ లోపున ప్రతినిధుల ఎన్నికలు జరిగిపోవలెను ఎన్నికలు జరిపిన ప్రతినిధులు కాంగ్రెసు విధాన నిర్ణయములో పాల్గొనవలసి ఉండును ఎన్నికలు జరిగినంతవరకు ఆప్రాంత ప్రతినిధులు కాంగ్రెసు సభలో పాల్గొనుటకు దురదృష్టవశాత్తు ఏవైనా జరుగకపోయినచో ఆప్రాంత ప్రతినిధులు పాల్గొనుటకు వీలు ఉండదు. ఉభయవర్గములవారు సామరస్యముతో స్నేహభావముతో మెలగగలరని ఆశించుచున్నాను నా యొక్క ప్రేరణవత్తిడి ఉపయోగించకుండానే వారు వర్తించగలరని తలంచుచున్నాను సమాధాన మార్గమే అవలంబనీయము నా అంతట నేను బలవంతముగా ఒకవర్గ యమును అనులు చేయుటకు బదులు వారంతట వారే సమాధానపడిన బాగుండును

భట్టుగారు జరిపిన విచారణను నేను కొనసాగించుటయేగాని భట్టుగారి వ్యవహారమును తుడిచిపెట్టుటగాదు, అందువలన ఎన్నికలు జరుగుటకు తగిన వాతావరణమును స్నేహభావమును అందరూ పాటించగలరని నమ్మెదను ఆగస్టు 18 వ తేదీ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకు నామినేషనులు దాఖలు గావలసి ఉన్నవి ఆపాటికి సర్వే సర్వత్రా ఎన్నికలు పూర్తి కావలసి ఉన్నవి

ఆగస్టు 18 వ తేదీలోపల ఎన్నికలు పూర్తి కావలసని నమ్ముతున్నాను"

ఎప్పుడు విచారణ ప్రారంభించెదరనగా 'ఇప్పటినుండియే' అని పాటిల్ గారు చెప్పిరి "మీరంతా ఆంధ్ర తీగాదాలను గూర్చియే అడుగుతున్నారు ఫిల్ముల సంగతి మీకక్కర లేదా? అయితే ఇదిగూడా ఒక ఫిల్ముపటే వినుకోండి' అని పాటిల్ గారు పత్రికా ప్రతినిధులతో ఫలాక్తి గావించిరి

మీకైమైన పరిష్కార సూత్రమును వెంట గొనివచ్చారా అని ఒక పత్రికా ప్రతినిధి అడుగగా "ఇంగితజ్ఞానము సుహృద్భావము, తూకాలే నేను గొనివచ్చిన సూత్రములు" అని పాటిల్ గారనిరి కాంగ్రెసు మహాపంథ ఎడ ప్రతివారికి గౌరవాదరములు కలవనియూ కాంగ్రెసువారందరూ ఒకకుటుంబముగా భావించి గృహకలహములు మాదిరి ఈ వ్యవహారమును పరిష్కరించుకొని పోవలెననిరి

తాము ఫిల్ము విచారణనుగూడా తోడ్తో నడుపవలసి ఉన్నదనియు ఒకటి సంతోషకార్యము, రెండోది అంత సుఖముగా దనియు తెలిపిరి

పిమ్మట పాటిల్ గారు డా॥ అలగప్పగారి ఇంటికి వెళ్లిపోయిరి

రంగాగారి రాక

మదరాసు, జులై 26 ప్రత్యేకవరదరంగాగారు భార్యా సమేతంగా నేడు కలకత్తా మెయిలులో నిడుబ్రోలునుండి వచ్చినపుడు స్టేషనులో స్వేచ్ఛనుద్ధ ఆంధ్రులల్లాల కాంగ్రెసు సంఘముల ప్రతినిధులందరు వారికి స్వాగతమిచ్చిరి

హైద్రాబాదుకాంగ్రెస్ నాయకులతోరఫీఅహ్మద్ కిద్వాయ్‌చర్చలు

హైద్రాబాదు, జులై 26 భారతప్రభుత్వ తంత్రి, తిపాలాకామర్తి ఫీఅహ్మద్ కిద్వాయ్ గారు నేడు హైదరాబాదు సంస్థాన కాంగ్రెసుకేంద్ర కార్యాలయాన్ని దర్శించారు. డి జి విందూమెంపలైన కాంగ్రెసునాయకులతోతిపాలాకాళ సమస్యలనుండి కాంగ్రెసుకమిటీల పునర్వ్యవస్థీకరణంవరకూ చాలా విషయాలు 40 నిమిషాలసేపు ఆయనచర్చించారు.

మాడపాటి రామచంద్రరావు, జఫార్థనరావు గారాయి, బి రామకృష్ణారావు విశాఖరావు విద్యాలంకార్ కె వెంకటరంగారెడ్డి పి హనుమంతిరావు, ముకుందరావు పెంగ్లోంకర్ (మహారాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు) డా॥ జి ఎస్ మేల్కోట్ మున్నగువారు తూచర్చల్లోపాల్గొన్నారు (స్వ వి)

సౌరాష్ట్ర వరదలవల్ల 45 మంది దుర్మరణం

7 మంది నిరాశ్రయులు

రాజకోట, జులై 26 సౌరాష్ట్ర ప్రాంతములో వివిధప్రదేశాల్లో తుపానుగాలులు, వరదలు సంభవిల్లిన దానికి ఫలితంగా 45 మంది ప్రాణాలు కోల్పోయారు 7 వేల పశువులు చచ్చిపోయాయి. 2 వేల ఇండ్లు కూలిపోయాయి, మరో 8 వేల ఇళ్ళు పాడైపోయినవి. ఇందువల్ల 17 వేలమంది నిరాధారులైపోయిరి

ముఖ్యంగా మధ్యసౌరాష్ట్ర ప్రాంతం తుపానులవల్ల బాగాదెబ్బయిన్నదీ ఈజిల్లాలో 40 మంది చనిపోయారు 7 గురు గాయపడ్డారు 8527 ఇండ్లుకూలిపోయాయి 1814 ఇళ్లు నాశనమైనాయి. 5 వేలఎకరాలధూమిలో పంటకొట్టుకుపోయింది

ఈ తుపానుగాలులు, వర్షాలు జూలై రెండోవారంలో ప్రారంభమైనాయి సౌరాష్ట్రంలో ఏప్రాంతంలోచూచినా 12 దుక్కుల నుంచి 86 దుక్కులదాకా వర్షంపడింది దీనితో వదులన్నీ పొంగిపొర్లి వరదలకు దారితీసాయి.

తుపానువల్ల, వరదలవల్ల బాగాదెబ్బతినిన ప్రాంతాలను సౌరాష్ట్ర ముఖ్యమంత్రి ఢేబర్ చూచివచ్చారు నిరాధారులకు ప్రభుత్వధనసాయాల్లో నిలవనీడకల్పించే ఏర్పాట్లుచేసారు వెంటనేవారికి సహాయం చేసేనిమిత్తం సౌరాష్ట్రప్రభుత్వం 5 లక్షల రూపాయలు కాంక్షను చేసింది. తుపానుధాటికులకు అన్నపానాలు, అచ్ఛాదనలు ఇచ్చి సహాయం చేసేందుకు మరో 19 లక్షల రూపాయలను గూడా తూప్రభుత్వం కాంక్షను చేసింది

అహమ్మదాబాదువారు 8400 బ్లాంకెట్లను 40 బేళ్ళ గుడలను బాధితుల సహాయార్థం పంపారు పాడైపోయిన ఇళ్ళను బాగుచేయడానికేమి, కొత్తవాటిని కట్టడానికేమి, ఇండియా ప్రభుత్వం 1400 టన్నుల ఇనుపరేకులను కేంద్ర ప్రభుత్వం సౌరాష్ట్ర ప్రాంతానికి కేటాయించింది

చేతి పరిశ్రమ

అద్దములకు రసము వేయు పద్ధతి,

పోలోలు పోపుడు పొడి తయారుచేయు తదితర గల పుస్తకము వర ఉ 3 0-0. వి పి ఆ పంపబడును. సారథి స్టుడియో, ఆంబూరు, (N A)

విత్తనములు

ప్రతిరోజు ఆకుకూరలు తిని వైద్యుని అవసరంలేకుండ చేసుకొనండి విలువైనవి అధికమైనవి లోహము అరకము వీటిలో పుష్కలముగా కలవు ఇవుడే ఒక పోస్టు కార్డు వ్రాయండి 12 రకములఅసుకూరల శ్రేష్ఠమైన విత్తనములు మీ ఇంటికి రు 1 12 0 లకు అందజేయబడును వివరములకు: ఎస్ ఇ టి కంపెనీ పోస్టు బాక్సు 1420 మద్రాసు

అమ్మకమునకు

హోజరు స్టాకునుంచి

(1) రస్టన్ 8 హెచ్ పి 47 52 హెచ్ పి సింగిల్ సైడ్ వీల్ రోలు స్టాకింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజను విరుసపైన స్థితిలో ఉన్నది

(2) పెంబోస్ రిటార్డ్ (కొత్త బ్లాం స్టాకింగ్) 10 హెచ్ పి డీజెల్ క్రూడ్ ఆయిల్ ఇంజను వివరములకు: పి కరీం కంపెనీ 21 ఎర్రబాలి వెట్టి వీధి మద్రాసు.

V R రావుగారి పుష్పాయు మూలికాతైలము

సాలిణ్

పక్షవాతము, వాపులు, బెణుకులు మున్నగు వానికి అమోఘమైనది.

వ్యాపార సరకులకు:

M/S. KOLVENS,

4, Stringer Street, Madras 1.

'సంక్షుభిత ప్రపంచానికి గాంధిమార్గమేశరణ్యం'

భారత రిపబ్లిక్ అధ్యక్షుని ఉద్ఘాటన: అమెరికన్ అధ్యాపకులతో గోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 25 కూర్పు పెనిసిల్వేనియా యూనివర్సిటీ లీఫయిత్ కాలేజ అధ్యక్షుడు యిప్పుడు ప్రపంచ పర్యటనము గావించుచున్న 60 మంది అమెరికన్ విశ్వవిద్యాలయ కార్యులు, విద్యార్థులకు భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాదు గారు దర్శన మొసంగి వారితో సంభాషించిరి

ఈ అమెరికన్లను ఆహ్వానించుచు భారతదేశము ప్రాచీన దేశమయ్యు నవయవ్వనకారంధి ములోనున్నదని డా॥ రాజేంద్రప్రసాదు గారు చెప్పియిట్లనిరి "భారతదేశము అతి ప్రాచీన నాగరికతకు ఆలవాలమైన దేశము ఐనప్పటికి దానికి స్వాతంత్ర్యము చేకూరి పది మూడు సంవత్సరములు క్రిందటమాత్రమే భారత దేశము రిపబ్లిక్ అయినది అరుదూపమల క్రిందట మాత్రమే. ఈ కారణముచేత మీరు క్రొత్తపాతలను రెంటిని చూడవిలసను ఢిల్లీలో పురాతనమైన జ్ఞాపక చిహ్నము లెన్నియోకలవు 25 వందేళ్ళరముల క్రిందట నిర్మింపబడిన ఈప్రభుత్వ భవనము వేనకటి వేల సంవత్సరములు భారతచరిత్ర పారసర్వస్వము గానున్నది. భారతదేశము యొక్క ఘనతను చిహ్నములుగానున్న అసంఖ్యాకములగు భవనములను మీరు తిలకించేదరనుట సస్పంతియు ఐనను వీటితోబాటు భారతదేశము నవీనములైనట్టి సమస్యలను యెట్టి పరిష్కరించుకొనుచున్నదో మీరు పరిశీలించి చెదరని ఆశించుచున్నాను

గాంధిమహాత్ముడు తీసుకొనివచ్చినమార్గం

అమెరికన్లలో కొందరు వేసిన ప్రశ్నకు సమాధాన మొసంగుచు అధ్యక్షుడిట్లు చెప్పెను:

"గాంధిమహాత్ముడు తన బోధలవల్లను, ఆచరణవల్లను దేశ వ్యవస్థలో గొప్పమార్పు తీసికొని వచ్చెను కేవలము రాజకీయములలో మాత్రమేగాక భారతీయుల జీవితమునకు సంబంధించిన యితర రంగములలోనూడ ఆయన విప్లవము తీసికొని వచ్చెను 1915 సం॥ములో భారతదేశ మెట్లుండెనో యెరుగని వారు గాంధిమహాత్ముడు తీసికొనివచ్చిన గొప్ప మార్పును అవగాహన చేసికొనుట కష్టము. ఉత్సాహోత్తేజకరమగు అతని నాయకత్వమున మేము స్వాతంత్ర్యమును సాధించితిమని అందరికి తెలిసియే యున్నది. సామాజిక జీవనలో ఆయన అస్పృశ్యతను నిర్మూలించెను అస్పృశ్యతను రద్దుచేయు నిబంధన భారత రాజ్యాంగ విధానములో నుండుట మాత్రమేగాక ప్రజలు దానిని దాదాపు విడనాడిరి. అస్పృశ్యత విషయములో ప్రజల మనస్తత్వము సంపూర్ణముగామారినది. ఇంకను దానిని పట్టుకొని వ్రేలాడు పూర్వకాలపు మనుష్యుల కొంద రుండినప్పటికి కాని దాని పునాదులు పడిలిన వనుటయు, ఇక ముందు అస్పృశ్యతను పాటించుటకు వీలు లేదనుటయు నిస్సందేహము. అస్పృశ్యతకు హేతుభూతమైన వర్ణవ్యవస్థ, కాలక్రమ మగుడ బాలాంతరకు తగ్గినది వివిధ వర్ణముల వారిసంఖ్య సహ పంక్తిభోజనములు పాడి సామ్యముగలవి అంతర్వర్ణ వివాహములు గూడ జరుగుచున్నవి కనుక గాంధిమహాత్ముడు భారతదేశమునకు రాజకీయ స్వాతంత్ర్యము సంపాదించి పెట్టుటమాత్రమేగాక సంఘ వ్యవస్థలో గొప్ప మార్పు తీసికొనివచ్చెను ఇతర దేశములవారు గూడా తమ తమ సమస్యల పరిష్కారమునకై గాంధి మహాత్ముని సంస్థాను అవలంబించెదరని నమ్ముచున్నాను

అహింసా ప్రతిఘటన స్వరూపము

గాంధి మహాత్ముని అహింసా సిద్ధాంతము పవలంబించువారు సామాన్య సైనికులకంటె దిలక్షణమైన ధైర్యస్థయిర్యములను ఉత్తమరక్షణకు చెందిన ధైర్యస్థయిర్యములను చూపవలసియున్నది. అయుధపాణియగు మరియొకని కెదురొక్కు నప్పుడు ధైర్యము పుష్కలముగా నుండుట అవసరము. కాని నిరాయుధుడగువాడు ఆయుధపాణియగువాని కెదురొక్కను నప్పుడు అతనికి ధైర్యసాహసములు యింకాఎక్కువగా నుండుటఅవసరము ఇట్టిప్రతిఘటనవల్ల అప్రాణముపోక మొప్పము కలుగునని బాగా తెలిసియున్న వాడు చేత అన్యాయమునకు లొంగకుండా నిలుచుటకు అతనికి అపరిమితమైన మనోధార్ఢ్యము అవసరము. అందందలైన విశ్వాసము గూడ అవసరము ప్రస్తుతసమయమున యిట్టివిశ్వాసము ప్రజలకు లేదని పేర్కొనుగుడున ఐనను, ఈ విశ్వాసము అలవరచు కొన్నప్పటికి మానవకోటి ప్రస్తుత యిబ్బందులనుండి విముక్తమగునని నేనుదృఢముగా విశ్వసించుచున్నాను 1917 సం॥ములో గాంధిమహాత్మునితో సంపర్కము కలుగగానే నేనుయిట్టి ధైర్యమును సంపాదించితిని అప్పుడుమా ప్రాంతములో ఆంగ్లేయులను నీతోట యజమానుల వల్ల ప్రజలుచెప్పరాని బాధలకు పడుచు తమ బాధలనుండి విముక్తి మొందుటకుగాను గాంధిమహాత్ముని ఆశ్రయించిరి గాంధిమహాత్ముడు మా ప్రాంతమునకు వచ్చి అన్యాయమును ఈ పద్ధతిని నిర్మూలించవలెనను కృతనిశ్చయముతో పడుముట్టు ఉద్దేశం కాని నిలచెను. వినను నీలితోట యజమానులకు హానిచేయ ఆయన తలపెట్టలేదు ఈ కారణముచేత ఈ పద్ధతిని ప్రభుత్వం వారి చేత ఆయన రద్దు చేయించగలిగెను. అరుదూపములలో కలిగిన ఈ విజయము ఆయన అవలంబించిన క్రొత్తమార్గేముయొక్క శక్తి నిరూపించినది

30 సంవత్సరముల పోరాటానంతరము అహింస ద్వారా భారతదేశము స్వతంత్రము యైనను విషయము జగత్ప్రసిద్ధము భారతి స్వాతంత్ర్య పోరాటములో ప్రజలను బాధా హింసలను పెట్టుచుండిన వారికి బహు స్వల్పమైన ప్రాణనష్టము కలిగెను ఇంతి స్వల్పమైన ప్రాణనష్టము మరే స్వాతంత్ర్య పోరాటములలోనూ కలిగియుండలేదు. ప్రతిపక్షులయెడల ద్వేషభావము కలిగియుండరాదని గాంధిమహాత్ముడు బోధించుటచేతనే యిట్లు జరిగెను అహింసద్వారానే భారతదేశమునకు విముక్తి చేకూరెను ఇతర దేశముల అనుభవము యావత్ ప్రపంచముయొక్క అనుభవము యిట్టిదిగానే యుండునని నేను విశ్వసించుచున్నాను"

తరువాత అధ్యక్షుడు అమెరికన్ ప్రొఫెసర్లకు, విద్యార్థులకు అల్పాహారవిందు గావించిరి ఈ బృందమునందలి ప్రతివ్యక్తితోనూ అధ్యక్షుడు కొంతకాలము ప్రసంగించెను తరువాత వారికి ప్రభుత్వ భవనము చూపిరి

పండిత నెహ్రూతో అమెరికన్ విద్యార్థులగోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 25 ప్రపంచ పర్యటనము సల్పుచు యిప్పటికి వచ్చిన అమెరికను విద్యార్థులు, విద్యార్థినులు నేటి సాయంకాలము ప్రధాని పండిత నెహ్రూగారిని వారి నివాసములో దర్శించి సంభాషించిరి సంభాషణలు అత్యంత సుహృద్భావముగ జరిగెనని, ప్రధానిని కలిసికొనుట తమకు మహాసంతోషకారణమయ్యెనని విద్యార్థిబృంద నాయకుడు ఎర్నెస్టు లీఫెలర్ గారు చెప్పిరి ఈకాలపు ఉత్తమ రాజనీతి విశారదులలో నెహ్రూగారొక్కరని అమెరికన్లు భావించుచున్నారని ఆయన చెప్పెను.

భారత దేశమును గూర్చియు, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను గూర్చియు ఈ బృందము లోనివారు పండిత నెహ్రూగారిని అనేక ప్రశ్న లడిగిరి

పోలియటు యూనియను ఎప్పుడైన భారతదేశముపై దురాక్రమణ చేయునని మీరు తలచుచున్నారా? అని యడుగగా తొలుత తలచుచుండేదని పండితుడు సమాధాన మిచ్చెను

కొరియా పరిస్థితిపై తన వైఖరిని పండితుడు పునరుద్ఘాటించెను. తన శాంతి ప్రయత్నములవల్ల యింకను బాంధిత్యార్థము చేకూరలేదని ప్రధాని అమెరికన్ యువకులతో చెప్పెను

భారతరాజ్యములకు సంబంధించిన ప్రశ్నలకు సమాధాన మొసంగుచు కాంగ్రెసు తరువాత దేశములో పోలిటిక్సులు బలీయముగా నుండెనని, కమ్యూనిస్టులు సహ దుర్బలముగా నుండెనని పండితనెహ్రూగారు చెప్పిరి జమీందారీలను రద్దుచేయు కాంగ్రెస్ కృతి నిశ్చయమైయున్నదని, ప్రజలుబీదలుగానున్న తావులలోను, ఆర్థికభిన్నత లేని తావులలోను కమ్యూనిజము పెంపొందునని ఆయన చెప్పెను భారతదేశమునకు అమెరికను యంత్రములు, ఆహారమ్ము కొనులసియున్నదని, ప్రెసిడెంటు ట్రూమన్ బాల్టిమోరులో ప్రణాళిక ప్రపంచావధరములకు యింతమాత్రము పరిహారమిపరంగిత నెహ్రూ గారి

బ్రిటనుకుడలర్ పంట పండే సూచన

అమెరికా యుద్ధసామగ్రి సమీకరణ యత్నఫలితం

వాషింగ్టన్, జూలై 25 అధ్యక్షుడు ట్రూమన్ ప్రతిపాదించిన సైనిక సామగ్రి సమీకరణ బిల్లువల్ల బ్రిటన్ డాలరుసమస్య తరిపోగలదని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఒకడు ఈ వేళ ఇక్కడ అన్నాడు.

పశ్చిమ యూరోపియ దేశాలలో ఉత్పత్తియేరబ్బరుటన్ను, రాగి, మాంగనీసు, యుద్ధనిర్వహణ నిమిత్తం కావలసిన ఇంకా ఇటువంటి ఇతరరకాల ముడిసరుకుకున్న గిరాకు తీసుకొని నిశ్చయంగా కొనివేయటానికి ఈ బిల్లులో 200 కోట్ల డాలర్లు కేటాయించబడిన దనీ, పశ్చిమ యూరోపియ దేశాలకు డాలరు దేశాలతో వ్యాపారం లో వస్తున్నలోటు దీనితో పాంతంగా తుడిచిపెట్టుకు పోగలదనీ అతడు అన్నాడు.

పశ్చిమ యూరోపియ దేశాలనుండి యుద్ధానంతర వస్తువుల పరాయిదేశాలకు వెళ్ళకుండా చూడటమే ఈవిధంగా గిరాకీ తత్త్వవ్యాపారపు ఏర్పాట్లు చేసుకోటంలో అమెరికా ఉద్దేశం



లియోపాల్డురాజు పునరాగమనం సందర్భంలో బ్రస్సెల్సులో పార్లమెంటు సభ నుండి యం స్పీన్ నాయకత్వాన లేబరు పోయివచ్చిన కమ్యూనిస్టు, సోషలిస్టు, లిబరల్ సభ్యులు రీజంటు రాకుమారుణ్ణి అభినందిందడానికి రాచనగరానికి వెళ్ళుచుండి వస్తున్నారు

బెల్జియంలో దేశ విస్తృతంగా విధ్వంసక చర్యలు ప్రారంభం

లియోపాల్డ్ రాజు పునరాగమనం పట్ల ప్రజల అసమ్మతి ప్రదర్శనాలు

బ్రస్సెల్స్, జూలై 26 లియోపాల్డురాజు తిరిగి వచ్చిన తర్వాత 3 రోజులవరకు దేశం ప్రశాంతంగా ఉన్నట్టు వుండి మళ్ళీ తగ్గి ఈ వేళ విధ్వంసకార్యములు దేశ విస్తృతంగా ప్రారంభమైనవి 12 గంటల వ్యవధిలో దేశ మొత్తంమీద ఒకదానివెంట ఒకటి 53 విధ్వంసక కార్యములు జరిగినవి కాలపోక రవాణా సౌకర్యాలను విధ్వంసం చేయాలని సంక్షోభకారులు ఉద్దేశమైనట్టు కనబడుతున్నది గడచిన 24 గంటలలో అన్నిచోట్ల కలిసి సుమారు 20 బాంబు ప్రేలుళ్లు సంభవించినవి. అనేక ప్రాంతాలలో విద్యుచ్ఛక్తులు ఒలిఫోన్ తీగలను నిస్సత్తువ తీగలను కత్తిరించేశారు రాజమార్గాలమీద అనేక గజాలమేర మేకులు విరజిమ్మటం రైళ్ళ పట్టాల బందులు తీసి దీయటం లేదా క్రాసింగులవద్ద మార్గాలలో రాళ్లు పెట్టటం ఇత్యాది సంఘటనలు వేకగంటగంటకు జరుగుచున్నవి కాని ఇంతివరకు యెక్కడా ప్రాణహానిగాని రక్తపాతంగాని జరిగినట్టుమాత్రం కలుగు రాలేదు

రాజుగారి ఆగమనానంతరం దేశంలో సంక్షోభాలు బయలుదేరవచ్చునని ముందుగానే ఊహించి ప్రభుత్వం రక్షణకై కొన్ని పథకాలు తయారు చేసుకుని ఉండుటవలన స్వదేశాంగశాఖ అధికారులు రక్షణోద్యోగులు ఈ వేళ సమర్థులై విడిది తిక్కణచే అమలులో పెట్టే విషయం చర్చించారు

కాలూన్ ప్రాంతంలో 18000 మంది కార్మికులు యీ వేళ సమ్మె చేశారు లీజ్ ప్రాంతంలో మరో 8 వేల మంది గని పని వారు సమ్మెకు కాలేదు.

ప్రాత తగాదాలు మరచిపోయి ఇకనుంచి ఒకరినొకరు సారించి అన్యోన్యంగా మెలగాలని లియోపాల్డు రాజు చేసిన విజ్ఞప్తిని సోషలిస్టు నాయకుడు పాల్ హెన్రిస్పాక్ ఈ వేళ తిరస్కరించాడు స్పాక్ ఈ వేళ పార్లమెంటులో మాట్లాడుతూ "రాజుగారు మమ్మల్ని క్షమించవలసిన అవసరంలేదు, ఆయనచేసిన తప్పులకు ఆయన్ని క్షమించటమూ క్షమించకపోవటమూ అన్నదే ప్రశ్న దీనికి సమాధానం ప్రజల చేతుల్లో ఉన్నది" అని అన్నాడు.

విధ్వంసక చర్యల వివరాలు

18 బాంబులుపేల్చి సంక్షోభకారులు వేళ వేళలోని ప్రధాన రైలుమార్గాలను అనేక చోట్ల ధ్వంసం చేశారు ఫ్రాన్సుకు వెళ్లే రైలుమార్గాన్ని మూన్స్‌వద్ద డైనమైట్ కాల్చి పేలించారు. టూర్నేనుంచి వెళ్లే ఇంకో రెండు రైలుమార్గాలుకూడా భగ్నం చేయబడినవి బ్రస్సెల్స్‌కు మూన్స్‌కు వదుసు క్వెవాస్ట్‌వద్ద 20 మీటర్ల రైలుపట్టాలు తొలగగొట్టారు. బ్రస్సెల్స్‌నుండి మూన్స్‌కు వెళ్లే రాజమార్గంమీద కొంతమేర ఇనుపమేకులు చల్లారు బ్రస్సెల్స్ నాగూడ్ రైలుమార్గం విధ్వంసమైనది మూన్స్‌వద్ద విద్యుచ్ఛక్తి పంపిణీ కేంద్రం ఒకటి ధ్వంసమైనది.

బ్రిటిష్ విదేశాంగశాఖ సహాయమంత్రి డేవిస్

లండన్, జూలై 25 బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపకార్యదర్శి ఎర్నెస్టు డేవిస్ యుగోస్లావియా, ఆస్ట్రియా, గ్రీసు, ఇటలీ దేశాలను దర్శించి అక్కడ 'విశ్రాంతి' తీసుకొనగలరని తెలుస్తున్నది. ముందు నెలలో ఫ్రాన్సు బర్గ్‌లో యూరప్ సంఘ సమావేశం జరుగుతుంది అని జరిగిన తరువాత ఎర్నెస్టు డేవిస్ విశేషాలకు ప్రయాణం అవుతారని విదేశాంగ శాఖా ప్రముఖుడొకడు చెప్పాడు.

ఎర్నెస్టుడేవిస్ ప్రత్యేక వ్యవహారాలపై ఈ దేశాలకు వెళ్ళడం లేదనీ, అయితే ఆయా దేశాలకు వెళ్లిన తరవాత ఆయా దేశాల ప్రముఖులతో సంభాషణ సంభాషించవచ్చునని తన ప్రముఖుడు చెప్పాడు ఏర్నెస్టుడేవిస్ తమ పలహోదాలతో కూడా బయలుదేరుతున్నారనీ వీరు స్లావేనియాలోఉన్న మార్షల్ టిటోతో నివాస భవనాన్నికూడా దర్శించగలరనీ తెలుస్తున్నది.

స్పెయిన్‌తో అట్లాంటిక్ రాజ్యాల సంబంధాలు

కన్సర్వేటివ్‌సూచన: ప్రధాని అట్లీ తిరస్కృతి

లండన్, జూలై 25: అంతర్జాతీయ పరిస్థితి విషమిస్తున్న ఈ ప్రస్తుత తరుణంలో స్పెయిన్‌కు అట్లాంటిక్ రాజ్యాలకుమధ్య ఇతరరకమైన సన్నిహితమైన సంబంధాలు ఏర్పరచటం అవసరమనీ, ఈ విషయాన్ని ట్రూమన్‌దగ్గర అట్లీ స్వయంగా కదిలించాలనీ కన్సర్వేటివ్ పక్షాన్ని రాబర్ట్ గాసన్స్ చేసిన సూచనను ప్రధానమంత్రి అట్లీ తిరస్కరించాడు. ఆయన ఇలా సమాధానమిచ్చాడు "అట్లాంటిక్ దేశాలకు స్పెయిన్‌కు మధ్య సహకారాన్ని పెంపొందింపచటం, రష్యా కమ్యూనిజంను ప్రతిఘటించటంలో సహాయకారి అవుతుందని నేను అనుకోను"

లండన్, జూలై 25, విదేశాంగ వ్యవహారాలకు సంబంధించినంతవరకు బ్రిటిషు కామన్వెల్తు రాజ్యాలన్నీ కలికట్టుగా ఒకసమిష్టి విధానాన్ని అవలంబించటం అవశ్యంకాదా అని కన్సర్వేటివ్ పక్షంవారు రాబర్ట్ టర్నర్ వేసిన ప్రశ్నకు సమాధానంగా బ్రిటిషు ప్రధానమంత్రి అట్లీ ఈ విధంగా చెప్పాడు— "విదేశాంగ వ్యవహారాల్లో బ్రిటిషు కామన్వెల్తు రాజ్యాలన్నీ సంపూర్ణంగా ఒకే విధానాన్ని అవలంబించటం సాధ్యంకాదు ఆ విధంగా సమిష్టి విధానాన్ని సార్వత్రికంగా అవలంబించాలన్నది కామన్వెల్తు ఉద్దేశం కూడా కాదు ఆస్ట్రేలియా ప్రధానమంత్రి మెంజీస్ కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవించాడు. ప్రధానమైన సమస్యలు వచ్చినప్పుడు కామన్వెల్తు రాజ్యాలు పరస్పరం సంప్రతించుకుంటూ వస్తున్నవి ఆచారమే ఈ సంప్రదాయం ప్రకారం సాధ్యమైనంత వరకు సర్వసమ్మతిమైన నిర్ణయాలకు రావటానికి ముందుకూడా ప్రయత్నించటం అవుతుంది

కోలంబో ఫ్లారిడా, జూలై 24: గంటకు 5 వేలమైళ్ళ వేగంతో ప్రయాణం చేయగల ఒక బ్రహ్మాండమైన జమిలి రాకెట్టును ఈ వేళ ఇక్కడనుంచి పరీక్షార్థం అట్లాంటిక్ సముద్రదిశగా ప్రయోగించారు ప్రయోగం జయప్రదమైనట్టు తెలుస్తున్నది.

జర్మన్ V-2 రాకెట్టులో డబ్ల్యు ఏ సి కార్పొరల్ అని పిల్ల రాకెట్ ఒకటిఅమర్చి కయాను చేయబడిన జమిరిరాకెట్టు ఇది రాకెట్టు జంటగుంటూ 5 వేల అడుగులపై లేచింది ఆ ఎత్తులో కొంతదూరం ప్రయాణం చేసిన తర్వాత పిల్లరాకెట్టు తల్లి రాకెట్టునుండి విడిపడి 2700 మైళ్ల వేగంతో భూమ్యుదిశగా రివ్వున దూసుకుపోయింది.

కర్నూలు జిల్లాలో కలరావ్యాధి ప్రాబల్యం: ఇప్పటికి 334 మరణాలు

కర్నూలు, జులయి 24 ఈ జిల్లాలో మొన్న 15-వరకు 729 మందికి కలరాకలిగి, 334 మంది మరణించారు వ్యాధి ఉధృతం తగ్గిందికాని, ఫోన, కంభం, పత్తికొండ, కోయిలకుంట్ల తాలూకాలలో కొద్దిగా వున్నది (పి. టి ఐ)

కమ్యూనిస్టు అరెస్టు

కర్నూలు, జూలై 25 స్థానిక పోలీసు వారు గతరాత్రి ఎం అల్లయ్యను అరెస్టు చేశారు అతడు కమ్యూనిస్టుఅని అంటున్నారు. (పి. టి ఐ)

విశాఖపట్నంలో పంచదార కొరత

విశాఖపట్నం, జూలై 25 ఇక్కడకొన్ని హోటల్లు, లేదనకొన్ని లున్నవారికి, తమూసం పంచదార ఇవ్వలేదు లేదనే దుకాణాలవారు, తాము ఎప్పుడు ఇవ్వగలరో చెప్పలేమంటూన్నారు (స్వ ని)

"మత, భాషా, ఆర్థిక వర్గాలమధ్య ఐకమత్యంకోసం కృషిచేయండి"

బళ్లారిలో పౌరసన్మానానికి సమాధానమిస్తూ మద్రాసు గవర్నరు విజ్ఞప్తి; వివిధసంస్థల సందర్శనం

బళ్లారి, జూలై 24: మతవర్గ విభేదములు త్యజించి ఐకమత్యంకోసం కృషిచేయవలసిందని మద్రాసు గవర్నరు భావనగర్ మహారాజా నేటిసాయంత్రం ఇక్కడ జరిగిన మునిసిపల్, జిల్లాబోర్డు పౌర సన్మానములకు సమాధానమిస్తూ ఉద్బోధించారు

గవర్నరుకు బళ్లారి మునిసిపాలిటీ జిల్లాబోర్డు వీరశైవ విద్యావర్ధక సంఘం సన్మానపత్రాలు సమర్పించాయి. జిల్లాబోర్డు కార్యాలయావరణలో జరిగిన ఈ సన్మానోత్సవానికి పట్టణ ప్రముఖులు పలువురు హాజరయ్యారు

రెవిన్యూమంత్రి పీతారామరెడ్డి, హెచ్ లింగారెడ్డి, కలెక్టరు జి రామిరెడ్డి జిల్లాజడ్జి జార్జిపన్, డి. ఎస్ పి టి వి ఆల్వార్ రాయుడుగార్లు కూడా హాజరయ్యారు. గవర్నరు దంపతులు అనంతపురంనుండి స్పెషల్ రైలులో నేటి ఉదయం బళ్లారి వచ్చారు కలెక్టరు, డి. ఎస్ పి, గవర్నరుకు స్వాగతమిచ్చారు. పరివారంతో గవర్నరు పట్టణంలో ముఖ్య సంస్థలను దర్శించారు. వైశ్యవీధి యందు, గంగప్పగారు సమాజ పత్రం చదువుతూ పట్టణంలో మురికి నీటి పారుదల ఏర్పాట్లు, మంచినీటి సరఫరా ఏర్పాట్లు సత్వరమే చేయించాలని, మునిసిపల్ కార్యాలయ విస్తరణానికి, రోడ్లను కూడు చేయటానికి ధనం మంజూరు చేయించవలెనని కోరారు

గవర్నరు గారు సమాధానానికి కృతజ్ఞత తెలుపుతూ, ఈ కోరికలను తన మంత్రుల కందజేస్తానని, రాయల సీమ అభివృద్ధి విషయమై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదనీ చెప్పారు

మత వర్గపామరత్వం కోసం కృషి చేయవలెనని చెబుతూ హిందూ ముస్లిం ఐక్యమత్యం కోసమే గాక, ఇతర మత వర్గాలమధ్య, వివిధ భాషా ప్రజల మధ్య పామరత్వాన్ని పెంపొందింపచేయవలసి అయన చెప్పారు. "ఈ జిల్లాలో వేర్వేరు భాషల వారుండుటవల్ల జాతిజ్ఞప్తికి ఈ జిల్లాలో ప్రత్యేక ప్రాముఖ్య మున్నది. నేను భాషారాష్ట్రాలమీద సమస్యను గూర్చి మాట్లాడ దలచలేదు కాని మనలో మనకు అనుమానాలు పెట్టుకొని పామరత్వాన్ని చెడగొట్ట గూడదని భావ, మతం, ఆచారాలు, ఆర్థికస్థితులు యున్నగు వాటిలో ఒక రొకరికి ఎన్ని తేడాలున్నా దీనిని ప్రధానంగా మానవతా సమస్యగా పరిగణించాలని జాతిజ్ఞప్తి మనలో మనకు తేడాలుండి కూడదని ఊరికే పైకి చెప్పినంత మాత్రాన భాలగు అల్లా చెప్పేవారే అనేకమంది ఆ తేడాలను ప్రదర్శించటం జరుగుతున్నది ఈ తేడాలను నిర్మూలించి, మన సోదర సోదరులను భావ, మతం, కులం, ఆర్థికస్థితితో నిమిత్తం లేకుండా భారతీయులుగానే పరిగణించ వలెనని జాతిజ్ఞప్తి" అని గవర్నరు ప్రసంగించారు.

జిల్లాబోర్డువారి స్వాగతం

జిల్లాబోర్డు తరపున గవర్నరుకు స్వాగతమిస్తూ అధ్యక్షుడు వై మహాబలేశ్వరప్ప గారు, తుంగభద్ర ప్రాజెక్టు క్రింద కాలవలకు త్రివ్వించే నీళ్ళను విడువవద్దనీ, పల్లెటూళ్ళ రోడ్లను అభివృద్ధిచేయుటకు ప్రత్యేక గ్రాంటును మంజూరు చెయ్యాలనీ, మంత్రిమండలిని తర్కించు చేయుటకు ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలనీ కోరారు.

వీరశైవ విద్యావర్ధక సంఘం తరపునకూడ మహాబలేశ్వరప్పగారు స్వాగతమిస్తూ, ఈ సంఘం వీరశైవుల విద్యాభివృద్ధికి 1916 లో స్థాపింపబడినదని తెలిపారు నూతన భవనములకు 2, 90, 000 రు లను, వంద ఎకరాల భూమిని యిచ్చినందుకు ప్రభుత్వాని కాయన కృతజ్ఞత తెలిపారు.

నేటి మధ్యాహ్నం గవర్నరుగారు, సతీ సమేతంగా కారులో ఊరేగారు పట్టణ మంతా ఈ సందర్భంలో అందంగా అలంకరింపబడింది త్రోవలో గవర్నరుగారు కె కె పటేల్, హెచ్ కె. తిమ్మప్ప, పి భీమప్పశెట్టి, ఎస్ తిక్కారామశెట్టిగార్ల పూలమాలల స్వీకరించారు జిల్లాబోర్డువద్ద రిజర్వు పోలీసుల గౌరవ విన్యాసం పిమ్మటం రాయలసీమ పోలిటెక్నిక్‌కు వెళ్లి ప్రిన్సిపాల్ ఎస్ హనుమంతరావుగారి స్వాగతి మందుకున్నారు

మహారాణిగారు నేడు ఆస్పత్రిఆవరణలో గుడుతూరు లక్ష్మీదేవమ్మ భాగ్యవంతశాస్త్ర మందిరమునకు ప్రారంభోత్సవము చేశారు.

ఉత్సవమునకు పట్టణ పెద్దలు చాలామంది హాజరయ్యారు టి. వి కృష్ణారావుగారు రచించిన జాతీయ గీతమును జోన్నవిత్తులవృష్ణ మూర్తిగారు గ్రామ్యముగ పాడారు ప్రముఖి శేంద్రనిర్మాణమునకు విరాళ మొసంగిన గుడుతూరి తిమ్మప్పగారిని, వారికుటుంబమును యస్. కె చిట్టూరు డి యం. ఓ గవర్నరుగారికి పరిచయ మొనర్చారు.

తిమ్మప్పగారు గవర్నరుగారికి స్వాగతమిస్తూ శేంద్రఆస్పత్రిలో ప్రముఖులాళ లేనందువలన ఇక్కడికి కడుదూరమలో వున్న హంపాస్పత్రిలో కట్టమైనకొన్ని శేషులు ఆఖరుగడియలో ఇక్కడికి తీసుకొనిరావలసి వస్తున్నందున ఇబ్బందిగావున్నదనియు, తమ లోపమునుతీర్చుటకై ప్రస్తుతపు శేంద్రములో 12 మందికి పీలుగకలాము 25 పేలు యా విధాళ మిచ్చినామని తెలిపారు చెట్టూర్ గారు ఆరోగ్యమంత్రి సర్జన్‌జనరల్ మండిపచ్చిన శుభసంగతియును చదివారు విశాఖదాతను భావనగర్ మహారాజాగారు అభినందించారు

తరువాత గవర్నరు ఆస్పత్రికి ఎదురుగ అగడి మరెప్పదర్శనాలకు శంఖుస్థాపనజరిపారు

ప్రారంభానంతరం ధర్మశాలలనిర్మాణమునకు యా 80 పేలు విరాళమిచ్చిన అగడి నారాయణశెట్టి గవర్నరుకు స్వాగతమిస్తూ, బళ్ళారిలో కల్యాణముందిరమేగాక అనేక దానధర్మములకు ప్రఖ్యాతిగాంచిన తమతండ్రి అగడి మరెప్పగారి పేర ధర్మశాలనిర్మింప బడుతుందన్నారు.

గవర్నరుగారు పుచిపరీక్షిని సమాధానమిచ్చినపిదప అగడినారాయణ శెట్టిగారు అభినందనలు తెలిపారు.

సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సువారి స్వాగతం

"ఏ పరిస్థితులలో ఎంత అయిష్టముగ ప్రభుత్వము తప్పని పరిస్థి కంట్రోళ్ళను అమలు జరుపుతున్నదీ ప్రజలు, ముఖ్యముగ వర్తకులు గమనించవలెనని" గవర్నరు నేటిసాయంత్రం బళ్లారి సెంట్రలు కోఆపరేటివు స్టోర్సువారి స్వాగతప్రత్యుత్తరమునకు బదులు ఇస్తూ చెప్పారు

స్టోర్సు అధ్యక్షుడు హెచ్ లింగారెడ్డి స్వాగతమిచ్చి పోదర డైరెక్టర్లను గవర్నరుకు పరిచయము చేశారు.

స్టోర్సు అభివృద్ధిపరించి లింగారెడ్డిగారిట్లు తెలిపారు 1942-1950సంవత్సరములో, పథ్యత్వము 871 నుండి 880 కి, మూలధనము రు 28950 లనుండి రు 1, 55 200లకు, కొనుగోలు రు. 1, 75 586 లనుండి రు 99, 90 306 లకు, విక్రయములు రు 1, 42 112 నుండి రు 1, 08 99 095 లకు, పెట్టుబడులు రు 300 లనుండి రు 1, 92 726 లకు పెరిగినదనీ, లాభము క్రమేణి 1948-49 కి రు 68, 525 లకు, రిజర్వ్ భవనవిధి రు 42, 42 85 లకు పెరిగినదని తెలిపారు

స్టోర్సు అభివృద్ధికి పాటుబడిన నీతారామరెడ్డి, రు 5 మృత్యుంజయశాస్త్రిగార్లకి కృతజ్ఞత తెలిపి కలెక్టరుగారికి వినతిపరించి 1948 49 లో 7200 టన్నుల జొన్నలు 1, 300 టన్నుల ధాన్యము, 1949-50లో ఇంతివరకు 8 వేలటన్నుల జొన్నలు, 787 టన్నుల ధాన్యమును సేకరించినట్లు తెలిపారు

కంబోలి నేత సహకారసంఘము తరపున లింగారెడ్డి గవర్నరుగారికి ఒక మేలురకము కంబోలి పట్టణ సందర్శన జ్ఞాపకచిహ్నముగ బహూకరించారు

సమాధానమిస్తూ జవాబుఇస్తూ సహకారసంఘములు ప్రశంసనీయముగ పనిచేస్తున్నవనీ, సహకారసంస్థలవల్ల ప్రజలకు చాలా లాభములున్నవనీ, ఉద్యోగులను మేపేందుకు కంట్రోళ్ళు అమలు జరుపుతున్నామని కొందరు ప్రజలు అభిప్రాయ పడుతున్నారనీ, ఏ పరిస్థితులలో ప్రభుత్వము తప్పనిసరిగా కంట్రోళ్ళనుఅమలు జరుపుతున్నదో గమనించ గోరుతున్నానని, కంట్రోళ్లు జరుపుతుండగ అమలు జరుగునట్లు సహకరించ వలెనని, ప్రజలకు, వర్తకులకు విజ్ఞప్తి చేస్తున్నానని గవర్నరుగారు చెప్పారు

బళ్లారిజిల్లా వ్యాయామ సంఘం

అక్కడనుండి గవర్నరు బళ్లారివ్యాయామ సంఘమునకు వెళ్లి ఆటలపోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానము చేశారు

సంఘకార్యదర్శి యం లింగోజీరావు గవర్నరుకు పూలమాల వేసి స్వాగతమిచ్చి సభ్యులను పరిచయము చేశారు

సాయంత్రము గవర్నరు బళ్ళారికి తిరుగు వెళ్లి సభ్యులను కలుసుకొని కొంతకాలము గడిపారు.

సాంఘికసేవ-స్త్రీలు మహారాణి ఉద్బోధ

"సాంఘికసేవ ఎంతచేసినను యింకా చేయవలసినది మిగిలియున్నట్లే అనిపించుచు మీ రందరూ చేయవలసినది చాలాఉన్నది. వయోజనవిద్య, చెడు విధులను శుభ్రపరచుట, ఆరుపక్షులను దర్శించుట, శిశు సంరక్షణ, ఇత్యాగులు", అని నేటిరాత్రి స్థానిక స్త్రీల క్లబ్బులో అనేక స్త్రీ సంఘములు సమర్పించిన స్వాగత పత్రములకు ఏక సమాధాన మొసగుతూ, భావనగరు మహారాణిగారుద్బోధించారు.

శ్రీ మతి షెధారీరాయి పతిగారు మహారాణిగారి పలుకుచున్నారు. క్లబ్బు అధ్యక్షురాలు శ్రీమతి మనోరమా బాయిగారు స్వాగత మిచ్చారు. శ్రీమతులు జాతి జీవిగారు (కార్యదర్శిని) హిందీలోను, డా॥ కె కె నాన్ పతిగారు గిల్డు ఆఫ్ సర్వీసు వారి పరంగాను, కె పి ముత్తన్న పతిగారు స్త్రీల అభివృద్ధి సంఘ కేంద్రము తరపునను, డా॥ లక్ష్మీదేవిగారు భారతీయ మహిళాసంఘాల పక్షమునను, స్వాగత పత్రములను చదివి సమర్పించారు.

కు

నోటీసు

గుంటూరు జిల్లా కోర్టులో
O P 97/1950
పిటిషనరు రాచకొండ వంకటసుబ్బయ్య
రెస్పాండెంటు రాచకొండ పిచ్చిలక్ష్మమ్మ
పిటిషనరు తరఫు పబ్లికేషన్

చనిపోయిన రాచకొండ వెంకటేశ్వర్లు

గారికి రావలసిన బాకీలను తండ్రి అయిన పిటిషనరు వసూలుచేసుకొనుటకు పై నెంబరు గల సక్సెషన్ సర్టిఫికెట్టు నిమిత్తము పిటిషన్ దాఖలుచేయగా నోటీసు పబ్లికేషన్ నిమిత్తం 9-8-1950 తేదీకి వాయిదా వేసినారు గాన సదరు వాయిదారు ఎదికైనా ఆక్షేపణలున్న యెడల కోరువారితో మనవి చేసుకొనవలసినదిగా యిందుమూలముగా తెలుపడమైనది

మేళ్లచెర్వు విశ్వపతిశాస్త్రి,
13-7-1950 పిటిషనరు తరఫు వకీలు

బాంకింగ్ వసతులన్నియు ఇవ్వబడును

ది యునైటెడ్ కమర్షియల్ బాంక్ లిమిటెడ్.

కుంటా మూం రోడు
మూ 4 కోట్లు
కమూలైన మూం రవము
మూ 3 కోట్లు
నిబంధ పని
మూ 55 శాంతము

హెడ్ ఆఫీసు:
కలకత్తా

జి. డి. బిర్లా, చైరమన్ — బి. టి. థాకూర్, జనరల్ మేనేజరు

ఇప్పుడు: రుజాలైనవి లోజనమయిన వెంటనే దంతమునకు శుభ్రమునేయుటకు

కాల్గేట్ డెంటల్ క్రీమును వాడినచో అది దంత క్షయమును అపుటకు సహాయపడును!

కాల్గేట్ డెంటల్‌క్రీమును వాడుచున్నయెడల దంతక్షయము ప్రారంభింపకపూర్వమే దానిని అపుటకు ఎట్లు సహాయపడునో మరియు దంతపైపొరయొక్క తీవ్ర పరిశోధనవలన తుదకనగుచున్నది!

ఇప్పుడు మీ దంతములను శుభ్రమునేయుచున్నట్లు మీ టూత్‌పేస్టతో పోలి దుర్గంధముగూడా పోవును కనుక మీ నోరు మార్గముగా దంతక్షయము ప్రారంభింపకపూర్వమే దానిని అపుటకు సహాయపడును. ప్రత్యేకించిన కారణంలో వందలకొలది దంతక్షయము తీవ్రక పరిశ్రమించి చేసిన రెండుసంవత్సరముల నిరంతర పరిశోధనవలన ఇది నిస్సందేహముగా రుజువు చేయబడినది; ప్రతిదినము దంతములనిపుడుమై తగు శ్రద్ధ వహించుటకు అవసరమైన పదార్థములన్నియు కాల్గేట్‌లో గలవు మరదగా ఉండనవే తయారు కలగుట; మరికి మరుగుగుట శుభ్రము చేయుటకు తేడా ఏమి లేదు

తదితర దంతధావనములేవియు ఇట్టి గుణము నిచ్చునట్లు రుజువులేదు!

ముఖ్యముగా లోజనమయినవెంటనే నోటిలో పేర్పడు ద్రావకములవలనే దంతక్షయము కల్గునని ఇప్పుడు పరిశోధనవలన తెలియుచున్నది సబ్బు నమలడం వలన కాల్గేట్‌తో దంతములను శుభ్రమునేసినయెడల దంతములకప్పుకు హానికలుగకముందే ద్రావకములను కొలగించును తదుపరి లోజనశేషములనేకు దంతములకు తగులు కాల్గేట్ నురుగు దొచుకొనిపోవును కాని అంతకు పూర్వమేవున్న దంతములలోని తొట్టలనుగాని దంతక్షయమునుగాని ఏ దంతధావనియు అవలేదు సబ్బు నమలడం వలన కాల్గేట్ డెంటల్‌క్రీముతో దంతములను శుభ్రము చేయుటయే దంతక్షయమును అపుటకు సహాయపడు సురక్షితమగు రుజువైన మార్గము!

కాల్గేట్ నైట్ టూత్‌పేస్టు కొనుడు.

నైట్ టూత్
విగుళ్లరక్షణకు పీలంగు ఆకారములోనున్నది.

తినపై కుట్రనేరం ఋజువు కానేలేదట

కాశీం రజ్వీ డిఫెన్సు వాదం

సికింద్రాబాదు, జూలై 25 పోలుల్లాఖాన్ హత్య సందర్భంలో తినపై మోపిన కుట్ర నేరం, తోటి కుట్రదారు, అప్రూవరు అయిన అసీరు హత్యం వల్ల తప్ప అన్యథా ఏమాత్రమూ రుజువు కాలేదని కాశీం రజ్వీ నేడు ఆశేషు విచారిస్తున్న ప్రత్యేక న్యాయస్థానంలో తన డిఫెన్సువాదం కొనసాగిస్తూ అన్నాడు

రజ్వీ ఇల్లా అన్నాడు యాజ్దానీ అబ్దుల్ కాదర్, సజ్జద్ లు కూడ ఈ కేసులో కుట్రదారులు వారి హత్యం చూస్తే, ఎవరిమటుకు వారు బయటపడదామని చూసినట్లుండి పోలుల్లాఖాన్‌ను తుద ముట్టించదలసిందని ఆజ్ఞాపించడంలో నేను పీరందరి మీదా నమ్మకంపుంచినట్లు అసీర్ అన్నాడు. అసీరు పిస్తోలుతోనం నావద్దకు వచ్చినప్పుడు నేను క్వాజాబాబీముద్దీన్‌తో మాట్లాడుతున్నట్లు ప్రాసిక్యూషన్ వారు తెరిపారు కానిఅప్రూవరు చెప్పిన దానినిబట్టి పరదటానికి ఆయనను సాక్షిగా తీసుకొనిరావలసి లేదు అదేవిధంగా, హత్యఅయిన తర్వాతి అసీర్ పిస్తోలు నాకుతిరిగి ఇవ్వడానికివచ్చినప్పుడు అతనిని కలుసుకొన్నాడన్న అబ్దుల్ కయూమ్‌ను కూడ హత్యానికి తీసుకురాలేదు

అరీతిగానే, నెత్తురు మరకలుగల కత్తిని యాకటూరు పోలీసుస్టేషన్లో అప్పగించాడన్న నా కార్యదర్శి వజీర్ మహమ్మద్ ఖాన్‌ను పారిపోకుండా ఆపలేకపోయారు 'మీలో పాలకు పన్న బాధపడుమంటారా?' అని రజ్వీ అడిగాడు.

దీనికిముందు అతడు, తనపై పెట్టిన చార్జీషీటు అప్రూవరు అసీరు హత్యానికి కన్నం గావున్నదనీ, అసలుకేసుకు అసీరు హత్యమే ఆధారమనీ అన్నాడు. చార్జీషీటులో, 'హత్య జరగడానికి కొన్నిరోజులముందు అప్రూవరు పై నమ్మకముంచి రజ్వీ హత్యకు ప్లాను వేశారు' అని వున్నది అప్రూవరు సాక్ష్యము, కుట్ర సందర్భంలో నాకూ అతనికీ సంభాషణలు జరగలేదని చూపింది పైగా అసీర్‌తో నేను సంభాషించానన్న దానిని బలపరిచే సాక్ష్యమేమీలేదు అని అతడన్నాడు

విచారణ తిరిగి రేపు జరుగుతుంది

(యు ప్రె)

సమితి ఆశయ సాధనకు కొరియా కమిషన్ కృషి

పూన్ రేడియోనుంచి అధ్యక్షుని ప్రసంగం

టోకియో, జూలై 25 సమితి కాలూకు కొరియా కమిషన్ అధ్యక్షుడుసీవాన్‌సోషెజ్ మూరిన్ నేడు పూసాన్ నగరిచి రేడియో ప్రసంగం చేస్తూ కొరియాలో సమితి కార్యకలాపాలకే గాక ప్రజల ఆశయ సాధనం కోసం గూడా ఈ కమిషన్ పనిచేస్తున్నదని చెప్పారు

ఒక రకంగా ఈ సమస్య కొరియా యుద్ధంలో తేలే పాటకాలేవున్నా, నైతికంగానూ, రాజకీయంగానూ, గూడా ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకుంటేనే గాని, కొరియా సమస్య సుస్థిరంగా పరిష్కారమైనట్లు కాదని ఆయన చెప్పారు

కొరియా ప్రజలు ఏశాంతిని, ఏ ఐక్యతను, ఏ సౌభాగ్యాన్ని వాంఛిస్తున్నారో, ఆ శాంతిని, ఆ ఐక్యతను, ఆ సౌభాగ్యాన్ని చేకూర్చడానికి ఈ కమిషన్ కొరియాలోనే వుండి కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేసారు

ఇండియా పాకిస్థాన్ల వ్యాపార సంపదింపులు

కరాచి సమావేశానికి భారతప్రతినిధి వర్గం

('ఆంధ్రపత్రిక' విలేకరి)

న్యూఢిల్లీ, జూలై 24 ఇండియా పాకిస్థాన్ల వ్యాపారవిషయాలను చర్చించేందుకు ఆగస్టు 2 వ తేదీన కరాచీలో యేర్పాటైన సమావేశానికి, వాణిజ్యశాఖా కార్యదర్శి సి. సి. దేశాయ్ నాయకత్వాన భారత ప్రతినిధి వర్గం వెడుతుంది ఆర్థిక సలహాదారు ఎ. కె. రాయ్ ఆహార శాఖా కార్యదర్శి ఆర్. యల్. గుప్తా, ఈ ప్రతినిధి వర్గంలో ఉంటారు ఇప్పుడు ఉభయ దేశాల మధ్య వున్న వస్తుమారకపు ఒడంబడికకు 1950 జూలై 31 వ తేదీతో గడువు పూర్తి అవుతుంది ఈ గడువును మరి రెండు నెలలపాటు అంటే సెప్టెంబరు 30 వ తేదీ వరకు పొడిగించడం జరుగవచ్చునని అనుకొంటున్నారు ధరల విషయంలో సమాధానం కుదిరితేపత్రంలో, బియ్యము, గోధుమ మారకం గూడా యీ ఒడంబడికలో చేర్చడం జరుగవచ్చు. భారత ప్రతినిధివర్గం ఆగస్టు 1 న కరాచికి బయలుదేరుతుంది

* * *

పోర్టుట్రస్టు చైర్మన్ల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 24 రాజ్యాంగ చట్టంలో పేర్కొన్న 'ఎ' తరగతి రాష్ట్రాలలోని రేవు పరిపాలక సంస్థాధ్యక్షులు ప్రతినిధులు, ఆగస్టులో ఢిల్లీలో సమావేశమై కేంద్ర హార్బర్ బోర్డు నెలకొల్పుటకు సంబంధించి ముందుగా చేయవలసిన పనులను గురించి ఆలోచిస్తారు. ఈ బోర్డును స్థాపించాలనే నిర్ణయం యీవరకే జరిగింది.

నందికొట్కూరు తాలూకా కాంగ్రెస్ సభ్యత్వం తగాదా

కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

చెన్నపట్నం, జూలై 25 కర్నూలుజిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కె. అంకిరెడ్డి గారు ఇల్లా వ్రాశారు

నందికొట్కూరు తాలూకాలోని 12 వేల ప్రాథమిక సభ్యత్వం స్వీకరించ బడినదని, సక్రమమైనదని కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అంగీకరించినట్లున్నా, అట్లా అంగీకరించినట్లు పాత్యమిచ్చి నప్పటికీన్నీ యీ సభ్యత్వం తొలగించబడినదనీ నిన్నటి ఆంధ్రపత్రికలో ఒకవార్త ప్రకటితమైంది అదంతయు సత్యమూరము నందికొట్కూరు సభ్యత్వం సకాలంలో లేర్పబడి, ఈ జిల్లా కాంగ్రెస్ సంఘంచే స్వీకరించ బడినదని నేనుగాని, నా సహాయకార్యదర్శి గాని యెన్నడు అంగీకరించి యుండలేదు ఈ సభ్యత్వం యెన్నడు జిల్లాకాంగ్రెస్ సంఘంలో దాఖలు చేయబడనేలేదు

ఈ నందికొట్కూరు సభ్యత్వం 12 వేలు ఒకవారి జన 'హాస్టల్'లో కొందరు విద్యార్థుల సహాయంతో సృష్టింప బడినదని మొదట నుండి ఒక వర్గంవారు వదిస్తునే వున్నారు

దానిపై రామలింగారెడ్డి అనుజిల్లా కాంగ్రెస్ ప్రతినిధి సంతకంగల సభ్యత్వఫారములు జిల్లాసంఘంలో వుంటేనే, తిమ్మ వద్దనున్న సభ్యత్వంకూడా ఆమోదించ దునని రాష్ట్రసంఘం యెదుటను, గోకులభాయ్ గారి యెదుటను కూడాయీ సభ్యత్వవివాదము తెచ్చిన కృష్ణమూర్తి, శివారెడ్డిగారలు కోరియుండిరి దానిపై జిల్లాసంఘంలోని ఒరిజినల్సు, లిస్టులను గోకుల్ భాయ్ పరిశీలన చేయగా, వారి వాదమంతయు నిరాధారమైనదనియు, కాపున ఆ సభ్యత్వం ఆమోదింప దగినది గాదని గోకుల్ భాయ్ అభ్రాయ పడినారు కాని దాని విషయమై యిదిమిద్దమని నిర్ణయం చేసి యుండలేదు సమగ్ర పరిశీలన నిమిత్తం అమర్‌నాథ్ విద్యాలంకార్ గార్ని నియోగించిరి వారు యీ విషయమై విచారణ చేసిన సందర్భంలో యీ సభ్యత్వం బూటకమైనదని, ముందు పి. సి. సి. కి తంతిద్వారా సంఖ్య తెల్పి, ఆ పిమ్మట సభ్యుల జేర్పరచి రజాపెట్టుకొందును అ సభ్యత్వం ఆమోదించటానికి వీలు లేదనిగూడ సెలవు, విచారణలో పాల్గొన్న నాసహాయకార్యదర్శి గూడ స్పష్టముగ తెల్పియున్నాను కాపునేము ఆ సభ్యత్వము ఘురాసాదని ఆమోదించినా మనుట కేవలం సాహసమను గోరుచున్నాను

ఆంధ్రకాంగ్రెసు ఎన్నికలు

మదరాస్‌లో వివిధ వర్గాల సమాలోచనలు

చెన్నపట్నం, జూలై 25 ఆంధ్ర కాంగ్రెస్ తిగాదాల పరిష్కర్త పాటిల్ గారు రేపు మదరాసు రాగలరనే కారణమున ఇంతవరకు మూడువందలమంది ఆంధ్రదేశమునందన్ని మండలములనుండి కాంగ్రెసు వాదులు వచ్చిఉన్నారు ఆగస్టు 15 వ తేదీకి ఆంధ్రదేశములో ఎన్నికలు పూర్తికావలసి ఉన్నది ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘమునకు ఇంకనూ ప్రతినిధుల ఎన్నికలు జరుగవలసి ఉన్నది నిష్పక్షపాతులలో ప్రతినిధుల ఎన్నిక ఆగస్టు 5, 6 తేదీలలో జరుగవచ్చున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యులసంఖ్య 196 ఇంగులో 52 స్థానములకు తిగూలు ఉన్నవి మిగతాచోట్ల పంచాయితీ ఎన్నికలైపోయినవిగాని ప్రతినిధుల ఎన్నికలు జరుగవలసిఉన్నది

పేచీఉన్న ప్రాంతములలో తిగూలు వాల్గుతరహాలుగా ఉన్నవి మదరాసులోను, గుంటూరులోను ఓటర్ల జాబితాలే గల్లంతుగా ఉన్నవి పేరీలున్నచోట్ల పర్యవసర్యత్రా రిటర్నింగ్ ఆఫీసర్ల పాక్షిక వర్తనమున గూర్చి, కల్పిత జాబితాలను గూర్చి తిగూల స్వరూపము ఉన్నది

రిటర్నింగ్ ఆఫీసర్లపై అరోపణలు ఉన్నచోట్ల ఆయా రిటర్నింగ్ ఆఫీసర్లను మార్చవలెనని ఉభయపక్షములవారు కోరుచున్నారు

ఉత్తర విశాఖలో అరు తాలూకాలలోను, చిత్తూరులో ఆరు తాలూకాలలోను పోటీ లేకుండా ఎన్నికలైపోయినట్లు రాష్ట్ర కాంగ్రెసు పక్షమువారు ప్రకటించినారని తీవ్రమైన అరోపణ ఉన్నది

ప్రతినిధుల ఎన్నికలు జరుపుటకు జిల్లాకు ఒక్కొక్కరు చొప్పున ఆంధ్రేతరులను నియమించవలెనని ఆ విధముగా 14 మంది ఆంధ్రేతరులు చాలునని ఒక వర్గమువారు కోరుచున్నారు

ఇంతవరకు ఉభయ పక్షములవారు తమ ఎన్నికల తిగూల సందర్భమున 13 పార్లమెంటు యాత్రలు చేసి ఉన్నారు ఆంధ్రకాంగ్రెసు ఎన్నికలు ఇల్లా నాన్నడు పడడంతో ఉభయ పక్షముల వారు అలిసి సొలసి పోయి, ఎటో ఒకటు ఈ పారి వ్యవహారము తేలిపోయిన చాలునని నిస్పృహలోకి వచ్చి వేసినారు ఉభయ పక్షముల బలా బలములు చేకూర్చు కొనుచున్నారు

రేపు చెల్లుండి పట్టాభి ప్రకాశం, రంగా వెంకట్రావుగారులు పట్నంలో ఉంటున్నారు గమక ఒక్కసారి కలుసు కుని ఏకమత్య సాధనకు యత్నించుట కిది వారికి తరణమని కొందరు ఏకమత్య వాదులు తెలుపుచున్నారు ఎన్నికల ముందర, విచారణల వేళ ఏకీభావనివాదములు మనుషుల దుర్బల భావములే తెలుపును గాని వ్యక్తుల దృఢమైన బలమును చాటజనియు కనక బలముగలవర్గమే దోఁతు దెబ్బతో తేలిపోవలెననియు ఒకవర్గము వారనుచున్నారు ఎన్నికలముంగుగానే ఎన్నికలైపోయిన తరువాతనే ఏకీభావము పొసగుతుందనియు, అవసరమనియు, వారు తెలుపుచున్నారు

ఈపారి రాష్ట్రకాంగ్రెసు పారగ్యము ఎవరిచేతుల్లో పడిపోవచ్చే కాపనవధలఎన్నికలకు అభ్యర్థులను సిఫార్సుచేయుఅధికారము వారికిఉండగలదు అంగుబల్ల నేఇప్పుడురాష్ట్రకాంగ్రెసులోఉన్న పక్షము, ఇప్పుడుఎన్నికలలోగెలిచిన ప్రభుత్వస్థానములవా గెలుపు జాచుచున్నది అటులనే ఇప్పుడు మంత్రివర్గములోనున్నవారి అనుచరులు వారిస్థానములను నిలుపుకొనుటకు యత్నించుచున్నారు.

తిరుత్తనిలో మంచి నీటి సప్లయి

పంచాయతీబోర్డు ఏర్పాటు

తిరుత్తని జూలై 23 ఈవూళ్ళో మంచి నీటికి ఇబ్బందిగా వున్నందున పంచాయతీ బోర్డువారు యం. యస్. యం. రైల్వేవారి నండి రోజుకు 5 వేల గాలనుల మంచినీరు క్రయానికి తెప్పించి ప్రజలకు సప్లయిచేయించుచున్నారు (స్వ వి)

పొద్దటూరుపేట పంచాయతీబోర్డు ఎన్నికలు

తిరుత్తని, జూలై 23 ఈతాలూకా పొద్దటూరుపేట పంచాయతీ బోర్డు ఎన్నికలు నిన్న జిల్లాపంచాయతీ ఆఫీసరు జి. వరసింహరాజుగారి యాజమాన్యమున జరిగినవి డి. రామస్వామి మొదలి, ఇ. గోవిందస్వామిరెడ్డి, జి. మణ్యుగమొదలి, సి. కె. మణ్యుగమొదలి, అంగిరి శెట్టిగణమొదలి, యం. కె. పాండురంగ మొదలి, కె. నాగప్ప మొదలి, యం. మురుగప్ప మొదలి, తిరుప్పళి, ముత్తుస్వామి మొదలి, జి. కుప్పుస్వామి మొదలి, బి. కన్నియప్ప మొదలి, సి. వరదప్పరెడ్డి, ఆర్. గోవిందరెడ్డి, కె. కుప్పుస్వామిరెడ్డి, హరిజన గిల్లయ్య, మతంగ నత్తెయ్య గారలు ఎన్నిక అయారు డి. రామస్వామి మొదలియారు గారిని తాత్కాలికముగ ప్రెసిడెంటుగా నియమించి స్పెషలాఫీసరువారు భార్జీ నప్పగించారు (స్వ వి)

మోచర్ల రామకృష్ణయ్య అభినందన సభ

నెలూరు, జూలై 24 'సరసకవి' 'కవిశేఖర' మోచర్ల రామకృష్ణయ్యగారికి గోవర్ధనపీఠపక్షమున అయోధ్య సంస్కృతి కాంగ్రెసులయమువారు 'సాహిత్యరత్న' బిరుదమును ప్రసాదించుటను పురస్కరించుకొని వారి సన్మానించుటకు స్థానిక ఆంధ్రసభీహారు మొన్న కొక విద్వత్సభి నేర్పాటు చేశారు శారదా చిత్రపటమునకు నీరాజనము, వేదపాఠములతో ప్రారంభమైన ఈ సభకు జిల్లా కలెక్టరు బి. జోగప్పగారు అధ్యక్షత వహించారు రామకృష్ణయ్యగారికి ఈ బిరుదము వార్జించిన 'శారదాప్రసాద' గ్రంథమును గూర్చి విద్వత్కవులవద్ద నుండివచ్చిన అభిప్రాయములను హిందీ సంస్కృతములలో వచ్చినవానిని ఆకిలి శ్రీరామశర్మ, ఆంగ్లమున వచ్చినవానిని సేలనూతల కృష్ణమూర్తిగార్లు చదివారు పిమ్మట కృతికర్త రామకృష్ణయ్యగారు తదితర్లోక పరిమితమైన తన ఖండకావ్యమును చదివారు పిదప బ్రాహ్మణ సభి పక్షమున శేపరి వేంకటనారాయణశాస్త్రులు, పౌరజనపక్షమున చక్కిరాల విశ్వేశ్వరశర్మగార్లు రచించిన పద్యములు పఠించారు తిర్వాతి సభా కార్యదర్శి కొమరాజాగడ్డ శ్రీనివాసరావుగారు సభి పక్షమున ఖద్దరు శోభితులు కాలువ అధ్యక్షునిచే కవిగారికి సమ్మానముగా ఇప్పించారు చివుకుల పెద వేంకటచలపతి కవి (చినగంజాము) గారు పటపత్రాకృతిగల్గిన రజతపాత్రమును బహూకరించారు అవల గాజులపల్లి హనుమచ్ఛాస్త్రులు, యస్. యస్. హరిహరశాస్త్రి పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రిగార్లు కావ్యము నందలి గుణముల నగ్గడించి, కృతిభాషయని యీసడించే సంస్కృతిభాషలో యిట్టి మనోహరమైన కృతి వెలువడుట నెల్లూరికే కాక ఆంధ్రదేశమునకే గౌరవమన్నారు తిర్వాతి ధాయబోలు లింగన పోమయాజులు, బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, ప్రభుత్వస్థాపన సంస్కృతికవి మహామహోపాధ్యాయ కే. యస్. కృష్ణమూర్తిశాస్త్రి, జగద్గురు శ్రీకల్యాణానందభారతీ మాంతాచార్య మహాస్వామి, శివశంకరస్వామి, మద్రాసు విశ్వవిద్యాలయ సంస్కృతశాఖాధ్యక్షుడు డాక్టర్ వి. రాఘవన్, దివాన్ బహదూర్ కె. యస్. రామస్వామిశాస్త్రిగార్లు పంపిన సందేశములను దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు చదివారు ప్రాగ్రెసివ్ యూనియన్ సహాయకార్యదర్శి కాళహస్తి రామనాథము గారు కవిగారిని ప్రశంసించి గ్రంథమును తెదుగులిపిలో ముద్రించుట అవసరమని కోరారు అధ్యక్షుని ప్రసంగానంతరం దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి వందన సమర్పణముతో సభి ముగిసింది.

పంచాయతీల కాల పరిమితి

పంచాయతీ ఎన్నికలు యింకో మూడు నెలలు వాయిదా పడినందున ప్రస్తుతమున్న పంచాయతీ సభ్యుల ఉద్యోగకాల పరిమితి 1950 నవంబరు 1 వరకు పెంచుచు మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి

జపానులో ఆటంబాంబు వల్ల ఫలితాలు

నిపుణుల పరిశీలన

లండన్, జూలై 24 జపానులో అణ్వస్త్రాలవల్ల కలిగిన ఫలితాలను పరిశీలించడానికై వెళ్లిన నిపుణులు ఆటంబాంబువల్ల 8 విధాలుగా మరణాలు కలుగుతున్నాయని అన్నారు

ఈ మరణించినవారిలో చాలామంది వేడివల్ల ఒళ్లుకాలి మరణిస్తున్నారు వేడిప్రసారంవల్ల సుమారునూటికి 20 మందిమరణిస్తున్నారు. ఆటంబాంబు పడినచో కిట్టల్ల 100 కి 50, 60 మందిమరణిస్తున్నారు రేడియోసందలనంవల్ల సుమారు నూటికి 20 మంది మరణిస్తున్నారు అణ్వస్త్రనిపుణులు తమపరిశీలనలన్నీ ఒకనివేదికలో ప్రచురించారు ప్రధానమంత్రి ఆట్లీ ఈ నివేదికకు పరిచయవాక్యాలు వ్రాస్తూ అణ్వస్త్రాలను విశ్వరాజ్యసమితి అదుపులోకి తీసుకురాగలదని ఆశిస్తున్నామనీ, అయితా అణ్వస్త్ర రక్షణకై చెయ్యవలసిన ఏర్పాటులన్నీ చెయ్యాలనీ అన్నారు

మార్షల్ సహాయ నిధి

యూరప్ రక్షణకార్యక్రమానికి వినియోగపెట్టవచ్చును

వాషింగ్టన్, జూలై 24 సెనేట్ విదేశీ వ్యవహారాల కమిటీ రహస్య సమావేశంలో డీన్ అచిసన్ ఈవేళ కొరియా పరిస్థితిని మధ్యప్రాచ్య, దూరప్రాచ్య, యూరోపియ దేశాల పరిస్థితిని సమీక్షించేశాడు కమిటీ సమావేశాలు సంతరించి సెనేట్ విదేశీ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు టామ్ కానలీ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, మార్షల్ కార్యక్రమంకింద మంజూరు చేయబడిన ధనాన్ని యూరోపియ దేశాల రక్షణ కార్యక్రమానికి వినియోగ పెట్టాలని ట్రూమన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, యూరోపియ దేశాల మిలిటరీ సహాయ కార్యక్రమం కింద అదనపు ధనం మంజూరుచేయమని కూడా కాంగ్రెసును అడగాలని ప్రభుత్వం కోరుతున్నదని వెల్లడించాడు

అలహాబాద్ బెర్నార్డిషా సంఘం

పోషకులుగా ఉండడానికి పండితనెహ్రూ అంగీకారం

అలహాబాద్, జూలై 24 జూలై 26 అలహాబాదులో బెర్నార్డుషా సంఘం ప్రారంభిస్తారు బెర్నార్డుషా జాటకాలను హిందీలోనికి అనువదించడము, వాటిని ప్రదర్శించడము ఈ సంఘానికి ప్రధాన లక్ష్యాలు ప్రధానమంత్రి పండిత నెహ్రూ ఈ సంఘానికి పోషకులుగాను దీనిలో సభ్యులుగాను ఉండడానికి అంగీకరించారు

ఉత్తరప్రదేశ్ ప్రధానమంత్రి పండిత గోవిందవల్లభ్ పంత్ కూడా ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారని తెలుస్తున్నది

ఈసంఘప్రారంభికుల కొక లేఖ వ్రాస్తూ పండితి నెహ్రూ ఇల్లాగ అన్నారు "అలహాబాద్‌లో మీరు బెర్నార్డుషా సంఘం ప్రారంభిస్తున్నారని విని చాలా సంతోషించాను ప్రారంభించిన కొన్నాళ్లు మాత్రమే నడిచి ఆ పిమ్మట ఆగిపోయే సంఘాలలో చేరడం నా కిష్టంలేదు కాని మీరు ప్రారంభింపబోయే సంఘం చిరంజీవిగా ఉండగలదని ఆశిస్తున్నాను దీనిలో సభ్యుడుగా చేరడానికి అంగీకరిస్తున్నాను మీరు మీ సహచర సభ్యులు అవసరం అనుకుంటే నన్ను పోషకుణ్ణిగా చేర్చుకోవచ్చును కాని సాధారణ సభ్యుడుగా ఉండడమే నా కిష్టం "ప్రతి దినము పావిజ్ఞానాన్ని సేవిస్తూండడమే మీ నిత్యలక్ష్యమని తెలిసింది అయితే ఎప్పుడో అప్పుడిప్పుడేగాని నిత్యము ఆయన విజ్ఞానాన్ని సేవించే అనధికారి నాకు కలగలేదు 40 సంవత్సరాలు పూర్వం నా కు షాటకాలతో పరిచయం ప్రారంభమైంది అప్పటినించీ ఆయన జాటకాలు, వాటి పీఠికలు నన్నెక్కువగా ఆకర్షించాయి అప్పటినించీ నా కాయనపై పూజ్యభావం ఇనుమడించింది తరవాతి ఆయన సాహచర్యంవల్ల కూడా నాకు కొంత మేలు కలిగింది

ఊరికే ఆయనగూర్చి ప్రసంగాలిచ్చడంతో తృప్తిపడక మీ సంఘం ఆయన్ను అవగాహన చేసుకుని ఆయన బోధనలు జీర్ణించుకోగలదని ఆశిస్తున్నాను ఎంతో కాలం కిందట నా వ్రాసిన విషయాలు నేటికీ పరిశోధిగానే ఉన్నాయి ఆయన రూపకాలు హిందీలోకి అనువదించడం ముదావహమైన విషయం"

అలహాదు విశ్వవిద్యాలయపు వూజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అమర్‌నాథ్ ఝా, జస్టిస్ పి. యన్. సప్రూ, ప్రభృతులు కలిసి బెర్నార్డుషా సంఘం ప్రారంభించారు.

గౌరవ వైద్యోద్యోగులు

మదరాసు ప్రభుత్వంవారు మదరాసు నగరంలోను, జిల్లాలందున్న తమ వివిధ వైద్యాలయములందు పనిచేయు ఆనరరీ మెడికల్ ఆఫీసరుల సంఖ్యను పెంచిరి ఆఫీసరులు 7 గురు నేటి అసిస్టెంటు ఆఫీసరులు 41 మంది క్రొత్తగ నియమింపబడుదురు మితవ్యయ విచారణ సంఘ నివేదిక, వైద్య విద్యా విచారణ సంఘంవారి నివేదికను అనుసరించి యీ సంఖ్య పెంచిరి.

ఇండ్లద్దెల చట్టం కేసు

రెంటు కంట్రోలరు అధికారంగూర్చి హైకోర్టు తీర్పు

మదరాసు, జూలై 26 "ఇండ్లద్దెల చట్టం 4 వ సెక్షన్ ప్రకారం రెంటు కంట్రోలరుగ కాని, అపీలుఅధికారంగల స్మాలుకాజు కోర్టుగాని న్యాయమగు అద్దెతెంతో నిర్ణయించవచ్చునేగాని, అది ఫలానితేదీనుండి అమలు జరగాలని ఉత్తరువుచేయుటకు అధికారంలేదు" అని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ యస్ సోమసుందరం గారు నిన్న కొక కేసులో తీర్పుచెప్పిరి

న్యాయమగు అద్దెనిర్ణయించాలని అద్దెవారుగాని, స్వంతవారుకాని ఇండ్లద్దెల చట్టం 4 వ సెక్షన్ ప్రకారం కేసు చేయునపుడు ఆ సెక్షనులో అద్దెనిర్ణయించాలనిమాత్రమే కలదు గావున, అంతేగాక రెంటు కంట్రోలరుగగాని, అపీలు అధికారంగల స్మాలుకాజు కోర్టుకాని ఉత్తరవు చేయవచ్చున 6 వ సెక్షనులో తర వాయియేంజరగాలోపేర్కొనబడినది కాని అది యీ కేసుకి వర్తించదు కావున అర్జీ దాఖలుచేసిన తేదీనుండి యీ న్యాయమగు అద్దె వర్తించును అను స్మాలుకాజు కోర్టుతీర్పు రద్దుచేయబడినది" అని హైకోర్టుతీర్పులో, గలదు

బీహారులో ఆకలి బాధవల్ల కొత్తగా 25 మంది మరణం

పాట్నా, జూలై 25 బీహారు రాష్ట్రంలోని భాగల్పూరు జిల్లాకు చెందిన గోపాల్పూరు- భీల్వార్- నాగావ్ చియా అనే మూడు తాణాలలోనూ ఆహార క్షామ పరిస్థితి అది తీవ్ర రూపందాల్చినట్లువార్తలువచ్చినవి భాగల్పూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేంద్రప్రసాద్ సింగ్ గారు గోపాల్పూరు తాణాకుచెందిన రంగా గ్రామంలో ఆకలి బాధవలకొన్ని చావులు కూడా సంభవించినవి అనితెలియజేస్తున్నారు ఆకలిమంటలవల్ల పూర్ణియా జిల్లాలో ఆగ్గురు ఇచ్చిపోయినట్లు ప్రధాని కృష్ణసిన్హాగారు గత శుక్రవారంనాడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించేవున్నారు గత వాల్గు రోజులలోనూ 25 మంది ఈ విధంగా మరణించినట్లు అనధికార వర్గముల ద్వారా వార్తలు వచ్చినవి ఈ విషాద సంఘటనలు పరారియాలోలా, మధుబాణా, పాట్నా గ్రామాలలో జరిగినవట



సెంట్రిఫ్యూగల్ పంపులు

అప్ టైప్ పంపు—ఇవి వ్యావసాయక పారిశ్రామికపు వసులకు మిక్కిలి ఉపయుక్తమైనవి అని దృఢముగా నిర్మింపబడినవి. ఎక్కువకాలము మనుట చేతను, దీటైనవల్లను. వాటి ప్రభావరణ నానాటికి హెచ్చుచున్నది. అప్ టైప్ పంపు.



బిఎస్‌పి పంపు—మిక్కిలి ఆధునికమైన పద్ధతులమీద దీటైనచేయబడి నిర్మింపబడినవి ప్రతి పంపు ఫ్యాక్టరీనుండి పంపు పనుపుడు పూర్తిగా పరీక్షింపబడుచు ఈ పంపుల పరిశ్రమలలోను వ్యవసాయ పనులలోను విరివిగా వాడబడుచున్నవి

బిఎస్‌పి పంపు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
కిర్లోస్కర్‌వాడి

మలినముగానున్న గోళీలు నిరపాయమైనదిగా అగుపడవచ్చును. అయితే

ఈచేతులు మలినమైయున్న అపాయమును డంబుకొనుచున్నవి!

—మలినములోని అగోచరమైన క్రిములనుండి

తటబదు లైఫ్‌బాయ్‌తో కడగండి

లైఫ్‌బాయ్ సబ్బు

రేడియో

జులై 28 శుక్రవారం

విజయవాడ

7-0 వా॥ 7-15 మహారాజపురం విశ్వనాథయ్యర్ (రి) 7-30 పన్నాయిల వీరాస్వామి నాగస్వరం 8-15 గీతావళి ప్రఖ్యా ఆంజనేయశాస్త్రి, 8-30 డి. శ్యామల, టి కె పరోజిని, 12-30 మిడిల్ స్కూళ్ళకు, 1-0 వాద్య సంగీతము (రి) 1-50 వా॥ 2 0 సారంగి నిలయ విద్వాంసుడు, 2-15 హైస్కూళ్ళకు 4-0 ఎలిమెంటరీ స్కూళ్లకు 5-30 పన్నాయిల వీరాస్వామి, నాగస్వరం 6-10 స్థానిక ప్రకటనలు, 6 20 భాషాగీతాలు ప్రఖ్యా ఆంజనేయశాస్త్రి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 చిత్రవాణి (రి) 7-45 కాలజ్ఞానము—అంతర్జాతీయ వార్తాసమీక్ష, 8-0 హరిహరసుబ్రహ్మణ్యశాస్త్రి, హరి అచ్యుతరామశాస్త్రి, వయొలిన్ యుగళం, 8-30 డి శ్యామల, టి కె పరోజినీ, 9-15 తారాపథము (రి) 9-30 హరిహరసుబ్రహ్మణ్యశాస్త్రి, హరి అచ్యుతరామశాస్త్రి, వయొలిన్ యుగళము

మద్రాసు (ఎ)

7-0 హ్యాగతము 7-30 కె సి జయం 8-15 ఉదయ సంగీతము (రి) 8-30 బి పరశి 1-50 సినిమా రికార్డులు 2 10 బి పరశి 2-45 బి పరశి 5-30 పి. ఎస్ లక్ష్మి 6-20 తిరువడి సి రామదంద్రన్ 7-0 గీతి మంజరి (రి) 7-30 గానమాలిక (రి) 7-45 జంత్ర సమ్మేళనము 8-30 కె హరిహరయ్యర్ వీణ 9-30 ఎ పరశి

మద్రాసు (బి)

7-0 వార్తలు 7-15 ఎస్, బి పార్థసారథి (రి) 7 10 ఎ పరశి 8-30 ఏలూరు రాయప్ప క్లారినెట్ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మిడిల్ స్కూళ్ళకు 1-40 సినిమా రికార్డులు 1-50 వార్తలు 2-0 వయొలిన్ నిలయ విద్వాంసుడు 2-15 హైస్కూళ్ళకు 2-45 కదంబము (రి) 4-0 ఎలిమెంటరీ స్కూళ్లకు, 4-30 ఎ పరశి 5-30 ఎ పరశి 6 20 సాయం సంగీతము (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30ఎ పరశి 8-0 ఎ పరశి 9-30 ఎ పరశి 10-0 భద్రాచల రామదాసు కీర్తనలు మర్ల సూర్యనారాయణమూర్తి

హైద్రాబాద్

7 వార్తలు; 7-15 కె సుబ్బులక్ష్మి వీణ, 8-15 కె సుబ్బులక్ష్మి వీణ, 8-30 ఖ్యాల్ మియా కోడి బి శంకర్రావ్, 8-45 దాద్రా, ఘజల్ కవ్వాలీలు, 9-15 మీరాకి భజన్: సంయోగితా హార్డికర్, 12-30 భజన్, గీత్ (రి) 1 సురైయా, ఆశా (రి) 1-10 దైవచింతన (రి) 1-40 స్త్రీల పాటలు (రి) 1-50 వార్తలు, 5 ఖ్యాల్ ఫీమ్ పలాసి, బి. శంకర్రావ్, 5-10 తుమ్రీ కవ్వాలీ; 5-20 గీత్: సంయోగితా హార్డికర్, 6-10 స్థానిక ప్రకటనలు, 6-20 ఖ్యాల్ పూరియ: బి శంకర్రావ్, 6-30 భజన్, గీత్ సంయోగితా హార్డికర్, 6-45 గ్రామ సీమ, 7 వార్తలు, 7-15 గ్రామసీమ, 8 15 ప్రపంచరాజకీయాల సమీక్ష డి రామానుజరావ్, 8-30 కె సుబ్బులక్ష్మి వీణ, 10 కె సుబ్బులక్ష్మి వీణ.

కాజ శివరామకృష్ణ రావుగారి మరణము

బందరు హిందూకాలేజి పూర్వ ప్రిన్సిపాలు

బందరు, జూలై 24 స్థానికహిందూ కాలేజికి చాలా కాలము ప్రిన్సిపాలుగా వుండిన కాజ శివరామకృష్ణరావుగారు ఈ 20-న విజయవాడలో పరమపదించారని తెలుపుటకు చింతిస్తున్నాను వీరికి సుమారు 63 ఏండ్లు. క్రిందటి సంవత్సరమే రిటైరై, విజయవాడలో ఉంటూవచ్చారు కొలదికాలముగా సుస్థిరాఉన్నారట

వెల్లూరు వంకటగిరి కాలేజీలో వైస్ ప్రిన్సిపాలుగా వుంటూ, 15 ఏళ్ళక్రితం వీరు బందరు కాలేజి ప్రిన్సిపాలుగా వచ్చారు వీరి హయాములో కాలేజిచాలా అభివృద్ధి చెందినది విద్యార్థులసంఖ్య విరగడమేకాక, విద్యా విద్యాలయ పరీక్షలలో ఈ కాలేజి విద్యార్థులు పలువురు గణ్యతపొందారు వీరుమంచి క్రమశిక్షణ ప్రవర్తకులని పేర్కొనబడారు

వీరిగౌరవార్థం 22 న స్థానిక హిందూ కాలేజి, హైస్కూలు, హైస్కూలు బ్రాంచీలు మూసివేశారు (స్వ వి)

మదరాసు ధరలు

మదరాసు, జూలై 26

బంగారు - బండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డ్ బొమ్మ పిల్లు టాప్సుతోసహా రు 76-8-0 పెట్లాబంగారు తులం 115-0-0 మూసబంగారు 112 8-0 సీమబండి తులం 100 8 (రెడి) 182 8-0 బండి తులం 1-8 1-14-0.

వేరుసెనగ (581 కా 1-8 ఎకరా కోస్తాగిడ్డంగులు (మెషీన్ - పీల్సుటాప్సుతో ఎగో) కోరమాండల్ రు 205-0-0

కొబ్బరి రు 207 వేరుసెనగనూనె ఎక్సు పెల్లర్ (ఏరికోత) టిలో 8% యఫ్ యఫ్ ఎ రు. 401-0-0 రెడి 2% యఫ్ యఫ్ ఎ రు

జూలై రు 401-0-0 ఆగస్టు రు 401-0-0, 402-8-0 సెప్టెంబరు రు 398-0-0.

పొగాకుయూనె (87 పౌండ్లు గల డబ్బా) ఒకటికి క్వింటాల్ రు 37-14-9, 38-4-9

ఆముదం

"పరపరావు పేట"	500 పౌండ్లగల బారుబ ఒకటికి రు	290
"తిరుపత్తూర్"	రు	286

పంచదార

"వెల్లికుప్పము"	(2 అందలు)	89 10 8
"లహారియా"	(2 అందలు)	92-5-9
"లోహాట్టు"	(2 అందలు)	91 10 6
"పరయా"	(2 అందలు)	91-6-8
"భగావా"	(2 అందలు) రు	92 0-2

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూలై 25

అక్టోబర్	38.08/38 10	
డిశంబరు	38 08/38 11	మార్చి 38 09/38 09
మే	38 10/38 10	జూలై 37 56/37 59
అక్టోబర్	34 76/34 76	డిసెంబర్ 34 59/34 59
మిడ్లింగ్ పోజరు		39 28
అక్టోబరు (గరిష్ఠధర)		38 15
(కనిష్ఠధర)		37 94

"ఐక్యరాజ్య సైనిక, ఆయుధబలాలు అధికమయ్యేవరకూ ఉత్తర కొరియన్లను వెనక్కు తరమడం సాధ్యంగాదు"

భద్రతామండలికి సర్వసేనాని మెక్ ఆర్థర్ నివేదిక

లేక్ సక్సెస్, జూలై 25 జనరల్ డగ్లస్ మెకార్థర్ భద్రతా మండలికి యుద్ధ చర్యలపై నివేదిక పంపుతూ, దక్షిణ కొరియా రిపబ్లికు ప్రభుత్వం సమగ్రంగా పునస్థాపన అయేవరకూ ఐక్యరాజ్య బలాలు కొరియాలో ఉంటవనీ, ఐక్యరాజ్య సైనిక, ఆయుధబలాలు అధికమయే దాకా ఉత్తర కొరియను బలాలను వెనుకకు తరిమడం సాధ్యంకాదనీ, కమ్యూనిస్టులకు మేలురకమైన రష్యను ఆయుధాలున్నవనీ, వారికి స్వతస్సిద్ధంగా ఉన్నదానికన్న అధికమైన సాధన సంపత్తిని వారు వినియోగపరుస్తున్నారనీ తెలిపాడు.

జనరల్ మెకార్థర్ ఇంకా యీవిధంగా తెలియజేశాడు

"దక్షిణకొరియాలో మనకున్న స్థావరం భద్రమైనది శత్రుబలాలు చాలా హెచ్చుగా ఉన్నప్పటికీ మనకు జరిగిన జననష్టం చాలా అల్పం జరగబోయే సంఘటనలు యేమిటంగా ఉండేదీ సరిగా నిర్ణయించడం సాధ్యంకాదు విస్తృతమైన రంగంలో స్థానికసంఘర్షణలు జరుగుచున్నవి అందులో జయాపజయాలు కలగవచ్చు

"మనఅంతిమ స్థావరాలను నిస్సందేహంగా సవరణ చేసుకోనవలసి ఉన్నది యుద్ధతంత్ర రీత్యా కొన్నిప్రాంతాల నిర్దిష్టమైన తిరోగమనాలు చేయవలసిఉన్నది మరికొన్ని చోట్ల ముందుకు పోవలసి ఉన్నది కాని ఇప్పుడు యుద్ధం ఉభయపక్షాల సమస్థాయిలో సాగుతున్నది మనబలం క్రమంగా హెచ్చి శత్రువులబలం క్రమంగా తిన్నుతుంది శత్రువు యొక్క పరాక్రమార్థాలను క్షీణించలేదు తనకుదొరికిన మంచిఅవకాశాన్ని శత్రువు విని యోగపరచుకోలేదు

కొరియాలో మనకిప్పుడున్న బలాలు సమగ్రమైనవి రిపబ్లికుప్రభుత్వ పునస్థాపన జరిగే దాకా భగవంతుడు సహాయపడితే మనంకొరియాలో ఉంటాము"

ఉత్తరకొరియా బలాలు

జూన్ 25 న ఉత్తరకొరియాసేనలు దాడి ఆరంభించిన నాటినుండి జరిగిన సంఘటనలు సింహావలోకనచేస్తూ, ఉత్తరకొరియా అకస్మాత్కరంగా దాడి చేసినందునీ, దక్షిణకొరియా బలాలస్థితినిబట్టి వారిదాడిని ఊహించలేదనీ వ్యక్తమౌతున్నదనీ మెకార్థర్ చెప్పాడు

యుద్ధారంభంలో ఉత్తరకొరియనుల బలాలు విభిన్నంగా ఉన్నవి 1 6 డివిజనుల కాల్బలమూ, 8 పరిపాడ్డు రక్షణదళాలూ 2 రష్యాలో తయారైన 89 టన్నుల, 50 టన్నుల టాంకులు సుమారు 100, అసంఖ్యాకమైన భారీ ఫిరంగులూ 8 రష్యాలో తయారైన యుద్ధవిమానాలు 100 లేక 150.

ఉత్తరకొరియను సైనికులసంఖ్య 90 వేలు లేక లక్షమందిదాకా ఉన్నట్లు అందినా కేయబడింది. వీరు 7 డివిజనులలోనూ 5 బ్రిగేడులలోనూ ఉన్నారు ఎగురు శుక్షితులు, మేలురకం రష్యను ఆయుధాలుధరించి ఉన్నారు వీరికి ప్రతిగా నిలబడిన దక్షిణ కొరియను బలాలు 4 డివిజనులు వీరికి టాంకులు గాని, భారీఫిరంగులు గాని లేవు వీరికి గల వైమానికబలం 16 మంది విమానశిక్షకులు మాత్రమే పైవివరములనుబట్టి దక్షిణకొరియాపై ప్రయత్న పూర్వకంగా, పెద్దఎత్తున దాడి జరిగినట్లు తెలుస్తుంది

మొట్ట మొదట యుద్ధంలోకి దిగిన అమెరికను బలాలు కేవల ఆధార బలాలు మాత్రమే ఈ బలాలు అమెరికను, ఆస్ట్రేలియను విమానాల సహాయంతో తమకు 20 రెట్లుగా కూడా ఒకొక్కప్పుడున్న శత్రుబలాలతో పోరుకూ అతి కష్టమైన యుద్ధంచేసి శత్రు పురోగమనాన్ని ఆటంకపరచి వ్యవధి కలిగించినవి. ఈ వ్యవధిలో మన బలాలను వృద్ధి చేసుకోవడం సాధ్యమయింది

భూతల, నౌకా, విమాన బలాల సమష్టి శక్తి మూలంగా శత్రుదాడి వేగం తగ్గింది నీటిమీదా, నేలమీదా శత్రువుకు చాలా నష్టం కలిగి వారికి రక్షణాలు తగ్గిపోయినవి

అనేక విధాల తోడ్పడినందుకు ఐక్యరాజ్య నౌకాబలాలను మెకార్థర్ ప్రశంసించాడు ఈ బలాలు ప్రస్తుతం కొరియా ఉభయ తీరాలను రక్షిస్తున్నవి

"యుద్ధ రంగంమీద ప్రత్యక్షమయే అసంఖ్యాకులైన శత్రు సైనికులను బట్టి ఉత్తరకొరియను దురాక్రమణదారులకు స్వతస్సిద్ధంగా ఉన్నదానికంటె అధికమైన సాధనసంపత్తి లభ్యమవుతున్నట్లు తెలుస్తున్నది, దీనివల్ల, తొలిగా దురాక్రమణదారులకు లభించినవిజయాల వల్లా, వారిబలాలకుమించిన సైనిక, ఆయుధ బలాలు మనకు లభ్యమయితేగాని వారిని జయించడం సాధ్యంకాదు

"శత్రుబలాలుచూసినట్లయితే కొరియాలో ఐక్యరాజ్య ఆశయం అల్పమైనది ఎంతమాత్రమూ కాదు ఐక్యరాజ్యబలాలు హెచ్చితే సేగాని విజయం ఎంతవేగంగా లభించేదీ అంచనాకట్టడం సాధ్యంకాదు శత్రువునోడించడానికి ప్రతి ఐక్యరాజ్య సభ్యదేశమూ సహాయం చెయ్యడం అవసరం"

దక్షిణకొరియనుబలాలు యుద్ధం సాగించిన పని కమ్యూనిస్టులు పంపినవార్తలను ఖండిస్తూ మెకార్థరు, వివిధదేశాలు పనువంట సేనాకాబలాలను పంపినందుకు అభినందించాడు (బ్రిటను, ఆస్ట్రేలియా, న్యూజీలాండు, కెనడా, నెదర్లాండులు నౌకలను పంపి ఉన్నవి)

మొట్టమొదటగా మెకార్థర్‌కు అందుబాటులో ఉన్నబలాలు, జపానులోఉన్న అమెరికను, బ్రిటిషు సామ్రాజ్యపు బలాలు మాత్రమే కొరియా యుద్ధంకొరకు ఈ బలాలను సంఘటితపరచి ఆయుధాలివ్వవలసి వచ్చింది అప్పటికే ఎన్నో ఆయుధాలు అమెరికా నుంచి కొరియాకు చేర్చవలసివచ్చింది

నేటినుండి కొరియాయుద్ధం టోక్యోలో ప్రధానకేంద్రంగల ఐక్యరాజ్య నాయకత్వం కింద జరుగుతుందని జనరల్ మెకార్థర్ భద్రతామండలికి తెలిపాడు మెకార్థర్ పంపిన ఈ తొలిని వేదికను భద్రతామండలికి అందజేస్తూ అమెరికను ప్రతినిధి వర్గాయకుడు వారన్ ఆస్టిన్ జూలై 7 న భద్రతా మండలి చేసిన తీర్మానాన్నిబట్టి ఈ మార్పు జరిగిందని చెప్పాడు.

భద్రతామండలి అధ్యక్షుడు మెకార్థర్ నివేదికను ప్రశంసించి, ఇప్పటివరకు విజయం ఉత్తరకొరియనుల పక్షమే అయినప్పటికీ ఈ దశ మారిపోయి ఐక్యరాజ్యసమితికి గెలుపు చేకూరే పరిస్థితి లేర్పడుతున్నదనీ, కొద్ది బలాలు దురాక్రమణ దారులకు అద్వితీయంగా అడ్డుపడినదనీ అన్నాడు

వివిధ సభ్యదేశాలవారు జనరల్ మెకార్థర్ నివేదికను శ్రద్ధగా పరిశీలిస్తారు

తిరుమల ఘాటు రోడ్డులో మోటారు ప్రమాదము

పోలీసు ఉద్యోగులకు తీవ్రగాయాలు

తిరుపతి, జూలై 26 నేటి మధ్యాహ్నం తిరుమలకుఘాటురోడ్డులో వెళ్ళిన మోటారుకు ప్రమాదం సంభవించింది. అందులోవున్న పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె సీతారామయ్య, పాకాల సబ్ ఇన్‌స్పెక్టర్ రమణ మొదలైనవారికి తీవ్రగాయములు తగిలినవి డ్రైవరుకు ఏమీ తగలలేదు. దెబ్బలు తగిలినవారిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు

గవర్నరుగారి రాక సందర్భంలో చేసిన బందోబస్తు ఏర్పాటులను చూసి రావడానికి వీరు తిరుమల బయలు దేరారని తెలిసింది.

సభలు - సమావేశములు

గుంటూరుజిల్లా హిందీ ప్రచారక సమ్మేళనము, తెనాలి హిందీప్రేమిమండలిలో యలమంచిలి వంకటప్పయ్య చౌదరిగారి అధ్యక్షతను జూలై 30 మధ్యాహ్నం జరుగును

ఈ నెల 29 న సంధ్యాలలో జరుగవలసిన హిందీ పండితుల సమావేశము, ఆకాశవాణి కర్మాలలో జరుపుటకు నిశ్చయింపబడినది

కార్పరేషన్ సర్వీసు కమిషన్

అనవసరమని కౌన్సిలు తీర్మానం

మదరాసు, జూలై 26 మదరాసు కార్పరేషను ఉద్యోగులను నియమించుటకు, వారి జీతభత్యాల నిర్ణయించి, ప్రమోషనులు శిక్షలు యిచ్చే అధికారంతోకూడ ఒక ప్రత్యేక సర్వీసు కమిషను, మేయరు, కమిషనరు ముగ్గురు కౌన్సిలరులతో నియమించాలను తీర్మానం, కౌన్సిలు ప్రత్యేక సభలో నిన్న సాయంకాలం రెండు గంటలసేపు చర్చించినాక నిరాకరింపబడెను సభికుడిష్టి మేయరు ఎన్ పి రాజ బహదూరుగారు అధ్యక్షతవహించిరి ఎన్ తిరుమల్లంగారు తీర్మానం ప్రతిపాదించిరి 13000 మంది ఉద్యోగుల పొగడ్తార్థం యీకమిషను నియామకం అనవసరమనికి జాతీయ కృష్ణరావుగారు, తీర్మానమును తీవ్రముగ ఎదిరించిరి కౌన్సిలుకి ఉద్యోగాలపై అధికారం గలదనియు, కమిషను నియమించినచో పక్షపాతాలు అన్యాయాలు ఎక్కువగు నన్నియు, కౌన్సిలు సభ్యులందరి సమష్టి నిర్ణయాలు వచ్చుకున్నచో ముగ్గురు సభ్యులు చేరిన కమిషను నిర్ణయం న్యాయంగా నుండునని నమ్మలేమనియు, చెప్పిరి

ఈ తీర్మానం చట్టవివరణ సలహాసంఘానికి పంపాలని ఏ ఆర్ వి ఆచారిగారు సవరణ ప్రతిపాదించిరి. సవరణకు 22 - 22 ఓట్లురాగా డిప్టీమేయరు ప్రతికూలంగా ఓటుచేసి తోసివేసిరి తరువాత తీర్మానం ఓటునకు పెట్టగా 16 అనుకూలురు 22 ప్రతికూలురతో నిరాకరింపబడెను.

మొరుసుమిల్లిదాడి కేసులో శిక్షపడిన కమ్యూనిస్టు ముద్దాయి

హైకోర్టు అప్పీలులో విడుదల

మదరాసు, జూలై 26 ఎన్ వెంకటేశ్వరరావుకు కృష్ణజిల్లా జడ్జిచే మొరుసుమల్లి దాడి సందర్భమున, కేసులో 4½ సం॥లు కఠినశిక్ష విధింపబడెను 'మొరుసుమల్లిపై కమ్యూనిస్టుల దాడి 1948 ఆగస్టులో జరిగెను. అందు ఎ వి సూర్యనారాయణరావు అనుచరుడని నిజాంగ్రామంలోనికి తీసుకపోయి హత్యచేసిరి పోలీసులు వెంకటేశ్వరరావును, మరి 9 మందిని అరెస్టుచేసి పైదాడి నేరమున పైకేసుచేయగ జిల్లా సెషన్సు జడ్జి అగ్గురిని విడుదలచేసి, వెంకటేశ్వరరావుకు మరియిద్దరికి శిక్ష విధించెను వెంకటేశ్వరరావు అపీలుచేయగా నిన్న హైకోర్టు న్యా॥ ఎన్ పంచాపకేశశాస్త్రిగారు విచారించి వెంకటేశ్వరరావుపేరు ముదటి రిపోర్టులలోలేదు ఎందుకు లేదో సరియైన సూధనం దొరకలేదు కనుక ముద్దాయి నేరం చేయలేదేమో అని కొందమనుచూ సందేహించుటకు అవకాశంలేదు క్రిందులు కేసులో యీ మాత్రం సందేహమున్న దానిలాభం అతను పొందినదనుకనుక విడుదల చేయవచ్చు" అని తీర్పు చెప్పిరి

చిత్రములకెల్ల ఉత్తమ చిత్రము
ఎవిఎం. ప్రొడక్షన్సువారి
జీవితం
ఆంధ్రదేశములో అద్వితీయముగా నడచుచున్నది
AVM ప్రొడక్షన్సు

గర్వింపతగిన....
పనితనము



THE NEW Hindusthan 14 HP
ఇండియాలో తయారుచేయబడిన ఏకైక కపు కారు
ఇండియాలో తయారుచేయబడు ఏకైక కపుకారును జాతీయంగా గర్వపడదగినదనుటలో అయితే కొనుగోలుదారులు హిందూస్థాన్ కారునే ఎన్నుకొనుటకు కేవలము దేశభక్తి మాత్రమేకాక కారులోగల యంత్రముల నాణ్యత నిర్వాణమయిన అందము పనితీయులలో కల్గు మితవ్యయము ముఖ్యకారణములై యున్నవి
ప్రతి విషయములోను అతిస్వల్ప వివరము పొత్యాదాయకముగా మంచుపట్టు తయారుచేయబడిన క్రొత్త హిందూస్థాన్ అరీడు (ప్యాకరీడర్) రు 9 375 ఉ మాత్రమే ఖర్చుల తక్కువ నిర్వహించడం అంతకన్న తక్కువకర్చు

HINDUSTAN MOTORS LTD.
అధికారము పొందిన డీలర్లు.
మద్రాసు : లక్ష్మణ్ ప్రసాద్ అండ్ సన్సు. 36-పి మౌంట్‌రోడ్డు
తిరువేంద్రం : మాంకార్ (మోటార్సు) లిమిటెడ్
బెంగుళూరు : కాంతి కిరణ్ మోటార్సు 2-పి & 2-ఎం మహాత్మాగాంధీరోడ్డు
సికింద్రాబాద్ (డక్కన్) : తిలయన్సు ఆటోమొబైల్సు. కింగ్సువే.

త్వరపడండి!. త్వరపడండి!!
త్వరలో వస్తున్నవి పి.వి మెంటు దాలిలో వున్నది.
సరిక్రొత్త
డాడ్సన్ ప్లేటెన్ ప్రెస్సులు



సైజులు — 8"×12" 10"×15" కావలసినవారు ఆతరత సైజులలో గూడ ఏర్పాటు చేయబడును.
అన్ని సైజులలోను ఫాంటులలోను క్రాస్ రూల్సు గురించిన ఎంక్వయిరీలన్ వెంటనే గమనింపబడును.
వివరములకు
కే. ఇ. నాయకర్ అండ్ కో., (పార్టనర్సు)
81. లింగిచెట్టివీధి, మదరాసు 1
(బ్యాంకర్ - ఎం ఎల్ ఎస్ సాలయప్పచెట్టియార్—పార్టనర్)

భోజన సమయమున సింధీయులకు
రుచికరమగునది
చనవర్-సాయ్-భాజీ



టీ సమయమున
అఖిల భారతీయులకు రుచికరమగునది
పార్లేవారి గ్లూకో బిస్కత్తులు
అఖిల జాతియైక్యతకు అకర్షణైక నిదర్శనము
POST

వ్యవసాయక యంత్రసామగ్రికి మార్షల్సు



స్టాకునుంచి డెలివరీ
సుప్రసిద్ధమైన
ఫీల్డు - మార్షల్
వ్యవసాయక డీజిల్ ట్రాక్టరు
మార్షల్ వారి నిర్మాణము
ఈ ట్రాక్టరుకు గట్టిగా పనిచెయ్యటమంటే ఇష్టం ఇది ఎంతో సులభంగా మిక్కిలి తక్కువ ఖర్చుతో ఏళ్ళ తరబడి నిరాఘాటంగా పనిచేస్తుంది
భారతదేశమంతటా మార్షల్ వారిచే సర్వీసు చేయబడుచున్నది
మార్షల్, సన్సు అండ్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్,
మార్షల్సు బిల్డింగ్, — మదరాసు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press. No 7, ThambuChetty St, Madras